RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 34 బుధవారం 10 - 09 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ప్రకటనను సుప్రీంకోర్టు ముందు ఉంచుతాం



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారని వెల్లడి

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్

కాంగ్రెస్‌లో చేరిన వారు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దురవస్థలో ఉన్నారని వ్యాఖ్య

2 లో

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో

# సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- 105 యంగ్ ఇండియా మోడల్ స్కూళ్లకు ఆర్థిక సాయంపై వినతి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసమే స్కూళ్లు అని వెల్లడి
- గత ప్రభుత్వ అధిక వడ్డీ అప్పుల భారంపై కేంద్రానికి వివరణ
- అప్పుల రీస్ట్రక్చరింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరిన సీఎం
- భేటీలో పాల్గొన్న తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు, అధికారులు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఢిల్లీలో సమావేశమయ్యారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లతో పాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న విద్యా పథకాలకు కేంద్ర సహకారం కోరుతూ ఆయన రెండు కీలక ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందుంచారు. ఈ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు, రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు కూడా - మిగతా 2 లో

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి కవిత మద్దతు

- సుదర్శన్ రెడ్డి గెలిస్తే ఉపరాష్ట్రపతి పదవికి వన్నె తెస్తారన్న కవిత
- సుదర్శన్ రెడ్డి గెలవాలని కోరుకుంటున్నానని వ్యాఖ్య
- ఉపరాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉంటామని ప్రకటించిన బీఆర్ఎస్



ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలవాలని కోరుకుంటున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. బుధవారం చాకలి ఐలమ్మ - మిగతా 2 లో

# నేపాల్ ప్రధాని కేపీ ఓలీ రాజీనామా

- సైన్యం చేతుల్లోకి పాలన పగ్గాలు!
- నేపాల్ లో రాజకీయ సంక్షోభం
- తీవ్ర నిరసనల మధ్య నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా
- సోషల్ మీడియాపై నిషేధంతో మొదలైన ఆందోళనలు
- హింసాత్మక ఘటనల్లో 19 మంది మృతి, 400 మందికి గాయాలు
- ప్రభుత్వ భవనాలకు, ప్రధాని నివాసానికి నిప్పు పెట్టిన ఆందోళనకారులు
- పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు రంగంలోకి దిగిన సైన్యం



హిమాలయ దేశం నేపాల్‌లో యువతరం ఆగ్రహం కట్టలు తెంచుకుంది. సోషల్ మీడియాపై విధించిన నిషేధంతో మొదలైన నిరసనలు.. అవినీతి వ్యతిరేక ఉద్యమంగా మారి దేశాన్ని అల్లకల్లోలం చేశాయి. ఈ తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. రెండు రోజులుగా కొనసాగుతున్న హింసాత్మక ఘటనల్లో 19 మంది ప్రాణాలు కోల్పోగా, 400 మందికి పైగా గాయపడ్డారు.'సోషల్ మీడియాపై నిషేధాన్ని ఆపండి, అవినీతిని ఆపండి' అంటూ వేలాది మంది యువత సోమవారం వీధుల్లోకి వచ్చారు. 24 గంటల్లోనే ఈ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. రాజధాని ఖాట్మండు వీధులు రణరంగాన్ని తలపించాయి. నిరసనకారులు పార్లమెంటుతో పాటు ప్రధాని ఓలీ, అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ ప్రైవేట్ నివాసాలకు నిప్పుపెట్టారు. ఎదురొచ్చిన పోలీసులతో - మిగతా 2 లో

## ఉపరాష్ట్రపతిగా ఎన్‌డీఏ అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ విజయం



2 లో

జస్టిస్ బి సుదర్శన్ రెడ్డిపై సీపీ రాధాకృష్ణన్ విజయం

152 ఓట్ల మెజారిటీతో సీపీ రాధాకృష్ణన్ విజయం

సీపీ రాధాకృష్ణన్‌కు పోలైన 452 ఓట్లు

జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పోలైన 300 ఓట్లు

15 ఓట్లు చెల్లనివిగా ప్రకటించిన రిటర్నింగ్ అధికారి

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి భర్తీ

# హింసాత్మకంగా నేపాల్

ఇండియా-నేపాల్ బోర్డర్ లో హైఅలర్ట్ ప్రకటించిన కేంద్రం

పొరుగు దేశం నేపాల్‌లో తీవ్ర రాజకీయ అశాంతి

అవినీతికి వ్యతిరేకంగా యువత ఆధ్వర్యంలో దేశవ్యాప్త నిరసనలు

ఇండియా-నేపాల్ సరిహద్దు వద్ద భద్రత కట్టుదిట్టం చేసిన భారత్

నేపాల్‌లోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని విదేశాంగ శాఖ సూచన

ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల భారత్ విచారం



2 లో

# మీకు లక్షల్లో మెజారిటీ ఎలా వస్తోంది?

- కేంద్రమంత్రిని ఆసక్తిగా అడిగిన లోకేశ్!
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ
- మీ రికార్డు స్థాయి విజయాల రహస్యం ఏంటని పాటిల్‌ను అడిగిన లోకేశ్
- అనునిత్యం ప్రజలతో మమేకం అవుతూ.. వారితోనే ఉండటమే తన విజయ రహస్యమని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ చెప్పారు
- గుజరాత్‌లో పాటిల్ చేసిన అభివృద్ధి పనులపై ఆసక్తికర చర్చ



ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. సీఆర్ పాటిల్ పోటీ చేసిన తొలి ఎన్నిక నుంచి గత నాలుగు విడతలుగా ఘనవిజయాలు సాధిస్తూ, అంతకంతకు మెజారిటీ పెంచుకుంటూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయడంపై మంత్రి లోకేశ్ అభినందించారు. ఇంతలా ప్రజల అభిమానాన్ని చూరగొనడం వెనుక విజయ రహస్యం ఏమిటని వాకబు చేశారు. ఈ సందర్భంగా పాటిల్ బదులిచ్చారు. అనునిత్యం ప్రజలతో మమేకం అవుతూ.. వారితోనే ఉండటమే తన విజయ రహస్యమని చెప్పారు. "పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాల అమలుతోపాటు నవసారీని దేశంలోనే మొదటి స్మోక్‌లెస్ జిల్లాగా తీర్చిదిద్దాం. - మిగతా 2 లో

### తొలి త్రైమాసికంలో

# రెండంకెల వృద్ధి



తదుపరి కార్యాచరణపై సీఎం చంద్రబాబు ఫోకస్

తొలి త్రైమాసికంలో 10.50 శాతంగా రాష్ట్ర వృద్ధి రేటు

జాతీయ సగటు 8.8 శాతాన్ని అధిగమించిన ఏపీ ప్రగతి

రెండంకెల వృద్ధిపై సీఎం చంద్రబాబు సంతృప్తి

పరిశ్రమల రంగంలో అత్యధికంగా 11.91 శాతం పెరుగుదల

పూర్తి ఆర్థిక సంవత్సరానికి 17.1 శాతం వృద్ధి లక్ష్యం

రూ.3.57 లక్షల కోట్లకు చేరిన రాష్ట్ర స్థూల విలువ జోడింపు

సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, - మిగతా 2 లో

# సంపాదకీయం

## నేపాల్‌లో యువ ప్రభంజనం



సోషల్ మీడియాపై ప్రభుత్వ నిషేధాన్ని నిరసిస్తూ నేపాల్‌లో యువతరం చేపట్టిన ఉద్యమాన్ని మీడియా 'జెన్ జీ రివల్యూషన్'గా అభివర్ణిస్తోంది. వేలాదిమంది యువతీయువకులు ఏకంగా పార్లమెంట్ భవనం మీదకు లంఘించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ప్రభుత్వ బలగాలు ఏకంగా కాల్పులకు తెగబడటంతో పదహారుమంది మరణించారనీ, వందలాది మంది గాయపడ్డారని వార్తలు వస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వం తరహాలో నేపాల్‌లో ఓలి తీవ్ర దమనకాండకు పాల్పడుతున్నా యువత వెనకడుగువేయడం లేదు. పాతికకుపైగా సామాజిక వేదికలు నిషేధానికి గురైన వెంటనే, ఒక ప్రధాన నాయకుడంటూ లేకపోయినా, టిక్‌టాక్ ఆధారంగా ఇంతటి భారీ స్థాయి జనసమీకరణతో సాగుతున్న ఈ ఉద్యమం ఓలి ప్రభుత్వాన్ని దిగివచ్చేట్టు చేస్తుందా, ప్రభుత్వమే కూలిపోయే పరిస్థితులు ఏర్పడతాయా అన్నది చూడాలి. ఓలి ప్రభుత్వం చైనా యాప్‌లను అనుమతించి, అమెరికా సోషల్ మీడియాను నిషేధించడంతో ఈ ఆగ్రహం వెల్లువెత్తిందనీ, ఉద్యమం వెనుక అమెరికా కుట్ర ఉన్నదన్న విమర్శలను అటుంచితే, అమెరికా కంపెనీలు నేపాల్ నిబంధనలకు, చట్టాలకు అనుగుణంగా నడుచుకోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిన మాట వాస్తవం. అన్ని సోషల్‌మీడియా సంస్థలు నేపాల్‌లో నమోదు కావాలనీ, స్థానిక ప్రతినిధి, ఫిర్యాదుల పరిష్కర్త వంటి అధికారులను నియమించాలంటూ గత ఏడాది నేపాల్ సుప్రీంకోర్టు ఆదేశించింది. తదనుగుణంగా నేపాల్ రూపొందించిన నిబంధనలకు చైనా యాప్‌లు రిజిస్టర్ చేసుకున్నాయి కానీ, ప్రధాన ప్లాట్‌ఫామ్‌లు దిగిరాలేదు. నేపాల్ ప్రభుత్వం పలుమార్లు గడువులు పెంచుతూ చివరకు సెప్టెంబర్ 4న 26 అప్లికేషన్లను బ్లాక్ చేసింది. ప్రధానంగా అమెరికన్ సంస్థలు మా దేశ చట్టాల పట్ల ఇలా అగౌరవంగా వ్యవహరించడంతో, ఈ చర్యద్వారా నేపాల్ తన ఆత్మగౌరవాన్ని కాపాడుకున్నదని ప్రభుత్వం చెబుతోంది. నేపాల్‌లో దాదాపు కోటి ముప్పైఐదులక్షల మంది ఫేస్‌బుక్ వినియోగదారులున్నారు. ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి అప్లికేషన్లకు లక్షలాదిమంది ఉన్నారు. ఇప్పుడు ఉద్యమిస్తున్న యువతరం సోషల్ మీడియాకు బానిసలు అయిపోవడంతో ఆత్మాభిమానాన్ని కూడా వదిలేసి, ఇలా రోడ్లమీదకు వచ్చారని కొందరు చులకనగా మాట్లాడుతున్నారు. సోషల్ మీడియా ఈ జెన్ జనరేషన్‌కు ఉల్లాసం, ఉత్సాహంతో పాటు ఉపాధికూడా ఇస్తున్నది. సమస్త సమాచారాన్ని అరచేతిలో చూడగలగడంతోపాటు, ఈ నెట్‌వర్క్ ద్వారా వ్యాపారాలు చేసుకుంటూ, పలువిధాలుగా ఆదాయాలను సంపాదించుకుంటున్న యువత పెద్దసంఖ్యలో ఉన్నారు. స్వదేశంలో ఉపాధిలేక సంపాదనకోసం ఇతర దేశాలకు తరలిపోయిన లక్షలాది మంది నేపాలీ యువత తమ కుటుంబీకులతో, బంధుమిత్రులతో సంభాషించే అవకాశాన్ని కూడా కోల్పోతారు. నిర్దిష్టమైన ఎజెండా, డిమాండ్లు లేనట్టు పైకి కనిపిస్తున్నప్పటికీ, సోషల్ మీడియాను పునరుద్ధరించాలన్న నినాదం మరింత విస్తరించి, ఇప్పుడు పాలకుల అవినీతినీ, బంధుప్రీతినీ కూడా ప్రశ్నిస్తోంది. పాలకుల, వారి పుత్రరత్నాల విలాసవంతమైన జీవితాలను సామాన్యుల బతుకు కష్టంతో పోలుస్తూ 'నెపో బేబీ' వంటి ట్రెండ్స్ విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. 'నాయకుల పిల్లలు విమానాల్లో వస్తారు, సామాన్యుల పిల్లలు శవపేటికలో తిరిగివస్తారు' వంటి నినాదాలు ప్రజలను ప్రభావితం చేస్తాయి. రాబడికోసమో, రాజ్యాంగ నిబంధనలకోసమో సామాజిక మాధ్యమాలను నిషేధించలేదని, పాలకుల అవినీతి ప్రజలకు తెలియకుండా, వారిపై విమర్శలు, ప్రశ్నలు వ్యాప్తిచెందకుండా, ఈ నిషేధం అమలు చేశారని ఉద్యమకారుల అభిప్రాయం. సామాజిక మాధ్యమాలతోనే పలు దేశాల్లో అవినీతి ప్రభుత్వాలు కూలిపోయినందున నేపాల్ పాలకులు భయపడుతున్నారని వారంటారు. నిప్పంటూ అంటుకున్నాక అది ఎంతకాలం మండుతుందో, ఎక్కడికి పాకుతుందో, వేటిని తగలబెడుతుందో చెప్పలేం. నేపాల్‌లో యువతరం తన గుండెలను మండిస్తున్న అంశాలన్నింటినీ ఇప్పుడు ముందుపెడుతోంది. దేశ సమూల ప్రక్షాళనకు నడుంబిగిస్తోంది. తమ అధికారకాంక్షతో ఓలి, ప్రచండ నేపాల్ రాజకీయాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారు. ఒకరి కుర్చీ ఒకరు లాగుతూ రాజ్యాంగాన్నీ, చట్టాలను అపహాస్యం చేస్తూంటే, మిగతాపక్షాలన్నీ అధికారకోసం, అవినీతిలో వాటాకోసం వీరితో వంతులవారీగా చేతులు కలుపుతున్నాయి. నేపాల్ ప్రజలు అనతికాలంలోనే ప్రజాస్వామ్యం మీద నమ్మకం కోల్పోయారు. మళ్ళీ రాజుగారు రావాలంటూ అక్కడ ఉద్యమం మొదలైంది కూడా. యువత ఆందోళనలకు తలొగ్గి, ఆత్మగౌరవాన్ని కూడా వెనక్కునెట్టి, సోషల్ మీడియాపై నిషేధాన్ని ఓలి ప్రభుత్వం ఎత్తివేయవచ్చు. కానీ, ఈ ఉద్యమం నేపాల్ అధికారపక్షాలన్నింటికీ ఒక బలమైన హెచ్చరిక.

## మీకు లక్షల్లో మెజారిటీ ఎలా వస్తోంది?

**మొదటిపేజీ తరువాయి** – సూరత్ నగర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాం. వస్త్ర – వజ్ర పరిశ్రమలకు విధానాలు, మౌలిక వసతులు, సూరత్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ సౌకర్యాలతో అభివృద్ధి చేశాం. నవసారీ పరిధిలోని చిఖ్లీ గ్రామ పంచాయతీని సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజన కింద అభివృద్ధి చేయగా, అది దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. రెండో దశ కొవిడ్ సమయంలో, రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తల ద్వారా కోవిడ్ కేర్ సెంటర్లను ప్రారంభించి సేవలందించాం" అని పాటిల్ వివరించారు. గుజరాత్ లోని నవసారి లోక్ సభ నియోజకవర్గం ఎంపీగా 2009 నుంచి వరుసగా నాలుగు సార్లు సీఆర్ పాటిల్ ఎన్నికయ్యారు. 2009 లోక్ సభ ఎన్నికల్లో నవసారి నుంచి పోటీ చేసిన సీఆర్ పాటిల్ 1,32,643 ఓట్లతో నెగ్గారు. 2014లో 5,58,116 ఓట్ల మెజారిటీతో దేశంలో 3వ స్థానం, 2019లో 6,88,668 ఓట్ల మెజారిటీతో దేశంలో అగ్రస్థానం, 2024 ఎన్నికల్లో 7,73,551 ఓట్ల భారీ మెజారిటీతో దేశంలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఇక, ఈ భేటీలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లో గత 15 నెలలుగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి కూడా లోకేశ్ కేంద్రమంత్రికి వివరించారు.

## నేపాల్ ప్రధాని కేపీ ఓలీ రాజీనామా



**మొదటిపేజీ తరువాయి** – ఘర్షణకు దిగుతూ, ప్రభుత్వ వాహనాలను తగలబెట్టారు. నిజానికి ఫేస్‌బుక్, ఎక్స్, యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం విధించడంతో ఈ ఆందోళనలు మొదలయ్యాయి. ప్రభుత్వం వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నప్పటికీ, యువత శాంతించలేదు. నిరసనల సందర్భంగా 19 మంది పౌరులు మృతి చెందడంతో పరిస్థితి తీవ్ర రూపం దాల్చింది. ప్రభుత్వంలో పెరిగిపోయిన అవినీతి, బంధుప్రీతికి వ్యతిరేకంగా యువత తమ నిరసనను కొనసాగించింది. అధికారంలో ఉన్నవారి పిల్లలకు అన్యాయంగా అవకాశాలు కల్పిస్తున్నారంటూ హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. పరిస్థితి చేయి దాటిపోవడంతో ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. శాంతిభద్రతలను అదుపులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సైన్యాన్ని రంగంలోకి దించింది. ప్రధాని రాజీనామా చేసినప్పటికీ, దేశంలో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. అధ్యక్షుడి ఆధ్వర్యంలో ప్రభుత్వం నడుస్తున్నా, త్వరలోనే అది కూడా కూలిపోవచ్చుని విశ్లేషకులు భావిస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు సైన్యం పాలన చేపట్టవచ్చునే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# తొలి త్రైమాసికంలో రెండంకెల వృద్ధి

**మొదటిపేజీ తరువాయి** – ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.

**అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం**

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు.

**పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి**

జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

**అధికారులు తెలిపిన వివరాలు...**

వ్యవసాయం, అనుబంధ రంగాలు: తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65% వృద్ధి), చేపల పెంపకం-ఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52% వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది (8% వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది. పరిశ్రమల రంగం: మైనింగ్-క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54% వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93% వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57% వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది. సేవా రంగం: హోటళ్లు, రవాణా - పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92% వృద్ధి), రియల్ ఎస్టేట్ - ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70% వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08% వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1% వృద్ధి).

# ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ విజయం



**మొదటిపేజీ తరువాయి** – ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించారు. మొత్తం 781 మంది సభ్యులకు గాను 767 మంది పార్లమెంటు సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 98.2గా నమోదైంది. సీపీ రాధాకృష్ణన్‌కు 452 మొదటి ప్రాధాన్యత ఓట్లు రాగా, ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు లభించాయి. 15 ఓట్లు చెల్లనివిగా రిటర్నింగ్ అధికారి పీసీ మోదీ వెల్లడించారు. పార్లమెంటు నూతన భవనంలోని ఎఫ్-101 వసుధలో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బీఆర్ఎస్, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు దూరంగా ఉన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బీఎస్ సుదర్శన్ రెడ్డిపై విజయం సాధించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి భర్తీ చేసేందుకు ఇవాళ పోలింగ్ జరిగింది. ఈ పదవి కోసం ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీపడ్డారు. ఈ పోలింగ్‌లో మొదట ప్రధాని నరేంద్రమోదీ ఓటు వేశారు. తర్వాత వరుసగా కేంద్రమంత్రులు ఓటు వేశారు. ఈ ఎన్నికలో ఎంపీలకు గులాబీ రంగు బ్యాలెట్ పత్రాలు పంపిణీ చేయగా తమ ప్రాధాన్యం ప్రకారం ఆయా అభ్యర్థులకు ఓట్లు వేశారు. మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల గాంధీ, ప్రియాంకగాంధీ, ఇతర సీనియర్‌నేతలు వరుసగా వచ్చి ఓటు వేశారు. సమాజ్‌వాదీపార్టీ అధినేత అఖిలేశ్‌యాదవ్ సహా ఇండీ కూటమి నేతలు ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. మొత్తం మీద 152 ఓట్ల మెజారిటీతో సీపీ రాధాకృష్ణన్ విజయం అందుకున్నారు.

## హింసాత్మకంగా నేపాల్

**మొదటిపేజీ తరువాయి** – పొరుగు దేశమైన నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తీవ్ర రూపం దాల్చింది. అవినీతికి వ్యతిరేకంగా యువత ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త నిరసనలతో నేపాల్ అట్టుడుకుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇండియా-నేపాల్ సరిహద్దు వెంబడి భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు, నేపాల్‌లో నివసిస్తున్న భారత పౌరులకు కీలక సూచనలు జారీ చేసింది. నేపాల్‌లో అవినీతికి వ్యతిరేకంగా, గతంలో విధించిన సోషల్ మీడియా నిషేధానికి నిరసనగా యువత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టింది. ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో, అక్కడి ప్రభుత్వం రాజధాని ఖాట్మండు సహా పలు ప్రధాన నగరాల్లో కర్ఫ్యూ విధించింది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో ఉన్న పానీటంకి ఇండియా-నేపాల్ సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద భద్రతను గణనీయంగా పెంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించేందుకు గస్తీని ముమ్మరం చేశామని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని జిల్లా ఎస్పీ ప్రవీణ్ ప్రకాశ్ తెలిపారు. "సరిహద్దు ప్రాంతంలో ప్రత్యేక పోలీస్ పోస్ట్ ఏర్పాటు చేసి బలగాలను మోహరించాం. భద్రతా ఏజెన్సీలు, నేపాల్ పోలీసుల సహకారంతో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం" అని ఆయన వివరించారు. మరోవైపు, నేపాల్‌లోని పరిణామాలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. నేపాల్‌లో చోటుచేసుకుంటున్న సంఘటనలను నిశితంగా గమనిస్తున్నామని, నిరసనల్లో పలువురు యువకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. "నేపాల్‌లోని భారత పౌరులు అప్రమత్తంగా ఉండాలి. స్థానిక అధికారులు జారీ చేసే మార్గదర్శకాలను, సూచనలను తప్పనిసరిగా పాటించాలి" అని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. సన్నిహిత పొరుగు దేశంగా, నేపాల్‌లో అన్ని వర్గాలు సంయమనం పాటిస్తూ, శాంతియుత చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆశిస్తున్నట్లు భారత్ తన ప్రకటనలో పేర్కొంది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి కవిత మద్దతు



వర్ధంతి సందర్భంగా కూడా అంజలి ఘటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలిస్తే ఉపరాష్ట్రపతి పదవికి వన్నె తెస్తారని ఆమె అన్నారు. అయితే, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. ఆమె ఇంకా మాట్లాడుతూ, కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకువెళతామని ఆమె అన్నారు. ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నామని అన్నారు. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరని అన్నారు. సామాజిక తెలంగాణ కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని ఆమె అన్నారు. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పనిచేశామని, ఇక ముందు కూడా పనిచేస్తామని కవిత అన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**మొదటిపేజీ తరువాయి** – పాల్గొన్నారు. గత ప్రభుత్వం వివిధ పథకాల పేరుతో విచక్షణారహితంగా అధిక వడ్డీలకు చేసిన అప్పులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పెనుభారంగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ అధిక వడ్డీల భారం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు ప్రస్తుతం ఉన్న అప్పులను రీస్ట్రక్చరింగ్ (పునర్వ్యవస్థీకరణ) చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో కేంద్రం సానుకూలంగా స్పందించి, రాష్ట్రానికి సహకరించాలని కోరారు. అదేవిధంగా, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో 'యంగ్ ఇండియా మోడల్ స్కూళ్ల'ను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కేంద్రం అందించాలని నిర్మలా సీతారామన్‌ను ఆయన అభ్యర్థించారు. ఈ రెండు అంశాలపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు సమావేశం అనంతరం సీఎం పేర్కొన్నారు.

## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ప్రకటనను సుప్రీంకోర్టు ముందు ఉంచుతాం



**మొదటిపేజీ తరువాయి** – గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన పదిమంది శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్వయంగా చెప్పారని, వారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడి ప్రకటనను తాము సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువెళతామని ఆయన స్పష్టం చేశారు. జడ్చర్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిపై చర్యలు తీసుకోవడానికి శాసనసభాపతి ఎందుకు సంకోచిస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు.

# నేపాల్‌లో తీవ్ర ఉద్రిక్తతలు... ఆర్థిక మంత్రిని వీధుల్లో తరుముతూ కొట్టిన నిరసనకారులు

**నేపాల్‌లో మంత్రులపై భౌతిక దాడులు**

**ఆర్థిక మంత్రిని వీధుల్లో తరిమి కొట్టిన నిరసనకారులు**

**మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవుబాపై కూడా దాడి**

**విదేశాంగ మంత్రి అర్జు రాణా దేవుబాపైనా చేయిచేసుకున్న ఆందోళనకారులు**

**దేశంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసిన ఘటనలు**



**మొదటిపేజీ తరువాయి** – నేపాల్‌లో రాజకీయ పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ప్రజల నిరసనలు హింసాత్మకంగా మారి ఏకంగా మంత్రులపై దాడులకు దారితీశాయి. ఆర్థిక మంత్రి బిష్ణు ప్రసాద్ పౌడేల్‌పై ఆందోళనకారులు దాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. నిరసనకారులు ఆయన్ను వీధుల్లో వెంబడించి కొట్టడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ ఘటనతో దేశ రాజకీయాల్లో ఒక్కసారిగా అలజడి మొదలైంది. మంత్రులపై దాడులకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా ఆందోళనకారులు పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చారు. ఈ క్రమంలో ఆర్థిక మంత్రి బిష్ణు ప్రసాద్ పౌడేల్ వారికి కనిపించడంతో ఒక్కసారిగా చుట్టుముట్టారు. ఆయన వీధుల్లో పరుగెడుతుండగా ఆందోళనకారులు దాడి చేస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆయన పరుగెడుతుండగా ఎదురుగా వచ్చిన ఒక యువకుడు ఎగిరి తన్నిన దృశ్యం కూడా వీడియోలో కనిపించింది. నిరసనకారుల నుంచి తప్పించుకోవడానికి మంత్రి మళ్లీ లేచి పరుగెత్తారు. ఈ దాడులు ఆర్థిక మంత్రికే పరిమితం కాలేదు. నేపాల్ మాజీ ప్రధానమంత్రి షేర్ బహదూర్ దేవుబా, ఆయన భార్య, ప్రస్తుత విదేశాంగ శాఖ మంత్రి అర్జు రాణా దేవుబాలను కూడా నిరసనకారులు లక్ష్యంగా చేసుకున్నారు. వీరిపై కూడా ఆందోళనకారులు దాడికి పాల్పడ్డారు.

# దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**సికింద్రాబాద్, తెలంగాణ సేన** : ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేతుల మీదుగా దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ మహాసభలు ఈ నెల 19న రవీంద్రభారతిలో జయప్రదంగా నిర్వహించనున్నట్లు ఫోరం నాయకులు తెలిపారు. దళిత జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు రాములు, మీసాల ఎల్లేష్, దొమ్మాటి శివకుమార్, యాదగిరి, రఘురాజు, శ్రీకాంత్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భగయత్ లో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞము

## యజ్ఞం లో వేల సంఖ్య లో భక్తులు



**తెలంగాణ సేన, సికింద్రాబాద్:** భగయత్ లో విశ్వబ్రాహ్మణ ఆత్మాగౌరవ భావన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 17న శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నగర్‌లో శ్రీ విరాట్ విశ్వకర్మ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్ మోహన్ మాట్లాడుతూ ఈ యజ్ఞానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తులకు వసతి, భోజన వసతి, తాగునీరు, వైద్య సహాయం వంటి సదుపాయాలు కల్పించనున్నామని వెల్లడించారు. ఈ మహోత్సవానికి విశ్వబ్రాహ్మణ సమాజంతో పాటు అన్ని వర్గాల ప్రజలు, కులమత భేదాలు లేకుండా అధిక సంఖ్యలో పాల్గొనాలని అధ్యక్షుడు సుంకోజు రమేష్ చారి, ప్రధాన కార్యదర్శి కల్లోజు సువర్ణ చారి, కోశాధికారి నాగోజు రామ చారి పిలుపునిచ్చారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు వేములవాడ మదన్ మోహన్ ఆచార్య, నాగారం భాస్కరాచారి, రాళ్లబండి విష్ణు చారి, పుల్లోజు అశోక్ చారి మీడియా సమావేశనికి పాల్గొన్నారు.

# గజ్వేల్ మైనార్టీ బాలుర పాఠశాలలో తెలంగాణ భాషాదినోత్సవం



గజ్వేల్ తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల & కళాశాల లో మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం కాళోజి నారాయణ రావు మొక్క చిత్ర పటానికి పూల మాల వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమం తెలుగు విభాగం అద్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ తెలంగాణ భాషా మొక్క ఔన్నత్యాన్ని, అదే విధంగా కాళోజి నారాయణ రావు యొక్క సేవలు కొనియాడారు. అదేవిధంగా మనకి బడిపలుకుల భాష కాదు పలుకుబడుల భాష కావాలి అని కాళోజి నినదించాడు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు అనేక అవమానాలు ఎదుర్కొంది. కాని నేడు, తెలంగాణ భాషకి మంచి గుర్తింపు వచ్చింది, వార్తా పత్రికలు, సినిమాలు, ఎలక్ట్రానిక్ మీడియాలో తెలంగాణ భాషకి మంచి గుర్తింపు వచ్చింది. కవులు, కళాకారులు ,రచయితలు తన రచనలు , పాటల ద్వారా ఈ భాషకు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొస్తున్నారు. మన భాష అంటే మన సంస్కృతి దాన్ని కాపాడు కోవడం మనభాద్యతఅని ప్రిన్సిపాల్ తెలిపారు ఈ కార్యక్రమంతో అధ్యాపక బృందం ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్కొన్నారు.

# ప్రజా కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివి..

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 9 (తెలంగాణ సేన) :** ప్రజా కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కాళోజీ చిత్ర పటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ. వి.శ్రీధర్ డీవైఎస్ఓ రామ్ దాస్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత కలెక్టరేట్ ఏవో రామిరెడ్డి, అన్సర్ ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ



**సెప్టెంబర్ 9 (తెలంగాణ సేన) :** భీమారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు చెక్కపల్లి రఘు గారి బాబాయ్ గంగాధర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజా బోస్ గారి తల్లి ఎండి అమీనభి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, బోయిని గంగ నరసయ్య అనారోగ్యంతో మృతి చెందగా, ఎండి రజక్ అనారోగ్యంతో మృతి చెందగా, ప్రమాదానికి గురైన గౌరిశెట్టి నరసయ్యను, చల్మెడ ఆసుపత్రిలో విజయవంతంగా గుండెకు శస్త్రచికిత్స చేసుకొని విశ్రాంతి పొందుతున్న గంగరాజును పరామర్శించి, అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, భీమారం తాజా మాజీ సర్పంచ్ చెక్కపల్లి అరుణ -రఘు, మాజీ ఉపసర్పంచ్ రాజు, మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్, సీనియర్ నాయకులు అజిత్ రావు, ఆదిరెడ్డి, మండల అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు అజిత్ రావు, నెలుట్ల ప్రభాకర్, రాజేశ్వర్ రెడ్డి,మకిలి దాసు,రాజేందర్, గాజోజీ చారి, ఆదిరెడ్డి, అహ్మద్ జలపతి రావు, పరమేష్, కృష్ణ, సురేందర్ రావు, లక్ష్మణ్, వెంకటేష్, రాకేష్, నాగరాజు, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పిక్స్ డిపాజిట్ చేసిన నాగార్జున డైరీ యాజమాన్యం



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 09 :** నాగార్జున డైరీలో పాల వాహనం నడుపుతూ ఇటీవల విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మృతి చెందిన వంకాయగూడెం గ్రామానికి చెందిన మూల రాకేష్ కుమార్తె అయిన మూల శాన్విపెరా నాగార్జున డైరీ యాజమాన్యం 150000 రూపాయలు తాడికల్ పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి ఇవ్వడం జరిగింది ఇట్టి పత్రాలను స్వీకరించినా అతని భార్య లావణ్య ఆమె తల్లిదండ్రులు రాకేష్ తల్లిదండ్రులు కన్నీటి పర్యాంతంతో మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు గారికి మరియు అందుకు కృషి చేసిన ఏజీఎం ఆకునూరి సుధాకర్ సిసిఎం మల్లారెడ్డి సూపర్వైజర్ నరేష్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.

# మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు మావో కి విప్లవ జోహార్లు

## సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ



**పోచంపల్లి, తెలంగాణ సేన న్యూస్:** కామ్రేడ్ మావో 49 వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దంతూరు గ్రామంలో మావో చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి,రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా పోచంపల్లి పట్టణ నాయకులు పగడాల శివ మాట్లాడుతూ చైనా లో నూతన ప్రజాస్వామిక పంథాలో విప్లవాన్ని సాధించిన మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు కామ్రేడ్ మావో జెడాంగ్ బాటలో భారతదేశంలో సమసమాజ స్థాపనకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన చైనాలో నూతన తరహాలో విప్లవాన్ని సాధించేందుకు కృషి చేసిన మావో ఆలోచనా విధానం ఉన్నతమైనదని అన్నారు. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ ల సిద్ధాంతం వెలుగులో చైనాలో విప్లవానికి మావో సారథ్యం వహించారని, మార్క్సిజం వెలుగులో రష్యాలో లెనిన్ విప్లవం సాధించారని, అలాగే తనదైన శైలిలో వెనుకబడిన వ్యవసాయక దేశం, రాచరిక వ్యవస్థ కలిగిన దేశంలో విప్లవాన్ని మావో నడిపించారని పేర్కొన్నారు. లాంగ్ మార్చ్ ద్వారా 20 సంవత్సరాలలో 1949 లోనే చైనా లో విప్లవాన్ని సాధించారని వివరించారు. భారతదేశంలో కూడా ఈ తరహా నూతన ప్రజాస్వామిక విప్లవం సాధించేందుకు విప్లవ పార్టీలు ఒక్కటై పోరాడాలని తెలియజేశారు. ఇన్నాళ్లు చైనాపై విషం చిమ్మిన బీజేపీ మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఆ దేశంతో స్నేహం కోసం పాకులాడుతుందని, అమెరికాని గుడ్డిగా నమ్మిన మోడీ, ట్రంప్ మొండి నియంతృత్వ పోకడలకు సమాధానం చెప్పడానికి శత్రు దేశం అన్న చైనాతో చేతులు కలిపారని అన్నారు. మోడీ ప్రభుత్వం వివిధ సంస్కరణల పేరుతో ప్రజల పైన, కార్మిక వర్గం పైన, రైతుల పైన చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ఉద్యమించాలని, ఫాసిస్టు ధోరణులు పెరుగుతున్న నేపథ్యంలో మోడీ ప్రభుత్వ పాలనపై ప్రజలు పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, పాక లింగస్వామి, పగడాల సతీష్, పందుల సత్తయ్య, ఉడతలు అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణా బాషా దినోత్సవం వేడుకలు

## ప్రిన్సిపాల్ శ్రీ వి.ఆంజనేయరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 09:** హుజురాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున ప్రముఖ కవి,తెలంగాణా ఉద్యమనేత,తెలంగాణ బాషకొరకు,అస్తిత్వం కొరకు పోరాడిన గొప్ప మేధావి శ్రీ.కాళోజీ నారాయణ రావు గారి జయంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి.ఆంజనేయరావు గారి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగినాయి.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి.ఆంజనేయ రావు గారు కాలేజీ నారాయణా రావు గారి చిత్ర పటానికి పూలమాల వేసి స్మరించుకుని ...మాట్లాడుతూ కాళోజీ గారు మహారాష్ట్ర లో జన్మించినప్పటికీ ,మన తెలంగాణా రాష్ట్రములో స్థిరపడిపోయారు,ఇక్కడి వాతావరణముకు,ఇక్కడి భాష , యాసకు,హక్కుల కొరకు తనదైన శైలిలో రచన రూపంలో రాష్ట్ర ప్రజలను ఎప్పటికప్పుడు తేజోవంతులుగా మార్చారు,అంతే కాకుండా నిజాం వ్యతిరేక విధానాలను,పెత్తందారి తనాన్ని ఎదుర్కోవడానికి యువతను మేల్కొలిపినారు,ప్రశ్నించే తత్వం ఉండాలి,నీతి నిజాయితీ గల ప్రభుత్వం,రాజకీయం,ప్రజల్లో సహాయ సహకారాలు ఉండాలి అంటూ నా గొడవ పుస్తక రచన తో తెలంగాణా యాసతో చక్కని కవితలు,పద్యాలు,రచనలు చేసి,తెలంగాణా భాషను కాపాడుకోవాలి అని తన పుస్తక రచనల్లో తెలిపారు.మనుష్యులలో స్వార్థం వీడి స్నేహభావం ఉండి,తెలంగాణ రాష్ట్ర భాషను కాపాడుకోవాలి అని ఎప్పటికీ తపనపడిన సాధారణ కవి అని విద్యార్థులనుదేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా కళాశాల తెలుగు బాషో పాదయ్యులు శ్రీ. జి.తులసీ దాసు గారు మాట్లాడుతూ సెప్టెంబర్ 9 అంటే కేవలం తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవమే మాత్రమే కాదు గొప్ప మేధావి కాళోజీ గారు పుట్టిన రోజు కావున,రాబోవు తరం అయిన మీరు ఎప్పటికప్పుడు గతించిన తెలుగు కవుల గురించి చదువుతూ,తెలంగాణా యాసను,భాషను కాపాడుకోవాలి అని తెలిపినారు.ఇట్టి కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు ప్రసాద్, సుగుణ, వాసుదేవా రావు,విజేదర్ రెడ్డి,రాజేశం, మల్లారెడ్డి,మిగతా అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు,కళాశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు...

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

## మినీ డైరీ (పైలెట్ ప్రాజెక్టు) క్రింద పాడి గేదెల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం







**బోయినపల్లి, సెప్టెంబర్ 9 (తెలంగాణ సేన) :** పాడి గేదెల పంపిణీ కార్యక్రమం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు అందిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ డైరీ (పైలెట్ ప్రాజెక్టు) క్రింద పాడి గేదెల పంపిణీ కార్యక్రమం లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పాల్గొన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, షెడ్యూల్డ్ కులంలో సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ద్వారా 19 మంది లబ్ధిదారులకు 38 గేదెలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు ఒక్కో కేంద్ర ద్వారా దాదాపు 12 లీటరు పాలు వస్తాయని , రోజుకు ఒక్కో గేదే పై 1000 రూపాయల పైగా సంపాదించే అవకాశం ఉందని అన్నారు. గేదెల పంపిణీ కార్యక్రమం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న కుటుంబాలు పేదరికం నుంచి బయటపడే ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రతి లబ్ధిదారులకు రెండు గేదెలను పంపిణీ చేస్తున్న నేపథ్యంలో రోజుకు 2000 వరకు సంపాదించు కోవచ్చని కలెక్టర్ తెలిపారు. పాడి రైతులు స్వయంగా వెళ్లి గేదెలను కొనుగోలు చేసి తీసుకుని రావడం జరిగిందని అన్నారు. గేదెల కోసం అవసరం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు . ప్రతి లబ్ధిదారుడికి గేదె ఆరోగ్యం ఆహారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ కరపత్రం అందించాలని కలెక్టర్ సూచించారు. పాడి గేదెల ఆరోగ్యం పట్ల లబ్ధిదారులు అప్రమత్తంగా ఉండాలని, వెటర్నరీ డాక్టర్ల సూచనలు సూచన తప్పకుండా పాటించాలని , నాణ్యమైన దాన పశువులకు అందజేయాలని కోరారు.

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమాజంలో అత్యంత వెనుకబడిన దళితులను ఆదుకోవడానికి మంచి విద్య అందించడంతో పాటు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. పేద వర్గాలు చదువుకునే గురుకులాల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు,200 శాతం కాస్మెటిక్ చార్జిలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. గతం కంటే రెట్టింపుగా విదేశీ విద్యకు రేవంత్ సర్కార్ నిధులు విడుదల చేస్తుందని, గత సంవత్సరం 500 మంది వరకు దళిత వర్గాల బిడ్డలకు విదేశాలలో చదువుకునేందుకు 20 లక్షలు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ద్వారా దళిత వర్గాల విద్యార్థులకు మెరుగైన వస్తువులు కల్పనకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో క్యాబినెట్ లో నలుగురు దళిత వర్గాలకు చెందిన నాయకులకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని అన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ క్రింద మన సిరిసిల్ల జిల్లాలో అత్యధికంగా యూనిట్లు గ్రౌండ్ చేయడం జరిగిందని, సిరిసిల్ల జిల్లాలో మానవతా దృక్పథంతో ఆలోచిస్తూ క్షేత్రస్థాయిలో పనిచేసే కలెక్టర్ ఉండటం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని, ప్రజలకు సేవలు అందిస్తున్న కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు.

యూరియా సమస్యను చాకచక్యంగా పరిష్కరించడంలో కలెక్టర్ కీలక పాత్ర పోషిస్తున్నారని , ఇంటి పెద్ద లాగా జిల్లా కలెక్టర్ పని చేస్తున్నారని అన్నారు. బోయిన్పల్లి మండలంలో దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికి పాడి గేదెలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయంతో పాటు పాడి పంటలు పెరిగితే పేద కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగవుతాయని అన్నారు. ముందుగా 40 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం కుదురుపాక లోని పశు వైద్యశాల ఉపకేంద్రాన్ని పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సంబంధిత అధికారులు,స్థానిక నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గోన్నారు.

# యూరియా పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు

-అధిక ధరలకు యూరియా విక్రయించిన ఎరువుల దుకాణం సీజ్

-రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, వదంతులను నమ్మవద్దు

-వ్యవసాయ శాఖ ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు,

-మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్





**కొత్తగూడ తెలంగాణ :** మంగళవారం కొత్తగూడ మండల రైతువేదికలో వారు విలేకరులతో మాట్లాడారు, జిల్లా వ్యాప్తంగా యూరియా పంపిణీకి పగడ్బందీ ఏర్పాట్లు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మకాలను కొనసాగించడం కోసం జిల్లా యంత్రాంగం యావత్తు యుద్ధ ప్రాతిపదికన విధులు నిర్వహించడం జరుగుతుందని, కొత్తగూడ మండలంలో ఇప్పటివరకు (1750) మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశామని, రేపు (50) మెట్రిక్ టన్నులు, ఎల్లుండి (40) మెట్రిక్ టన్నులు రావడం జరుగుతుంది అని రానున్న రోజుల్లో వచ్చే యూరియాను రైతులకు వేగంగా పారదర్శకంగా సరఫరా చేయుటకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు, రైతుల సౌకర్యార్థం కొత్తగూడ మండల కేంద్రంలో సబ్ సెంటర్ ను కూడా ఓపెన్ చేయడం జరిగిందన్నారు, రేపు ఉదయం కొత్తగూడ మండల కేంద్రంలో రెండు క్లస్టర్లు బత్తులపల్లి, కొత్తగూడ, పోగులపల్లి, సాదిరెడ్డిపల్లి, ఏదులపల్లి క్లస్టర్ రైతు వేదిక లలో యూరియా పంపిణీ చేయడం కోసం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు, అందుకు సంబంధించి రైతులకు ముందస్తు సమాచారం కూడా ఇవ్వడం జరిగింది అన్నారు, అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణం నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈరోజు బయ్యారం మండల కేంద్రం లో సన ఎరువుల దుకాణం ను లైసెన్స్ క్యాన్సిల్ చేసి సీజ్ చేయడం జరిగిందన్నారు, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అనవసర వదంతులు నమ్మవద్దని ఆయన అన్నారు, జిల్లాలో ఇప్పటివరకు 25, వేల 406, మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీ చేయడం జరిగింది అన్నారు, ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, స్థానిక తహసిల్దార్ కె.రాజు ఎంపీడీవో ఏ. రోజా రాణి, ఏవో ఉదయ్, ఎస్ఐ రాజ్ కుమార్, ఏఈఓ రాజ్, ఆర్ఐ, ఎన్.పరమేష్, తదితరులు ఉన్నారు

# వీఆర్ఏ కల్పన ఆత్మహత్యకు బాధ్యులందరిని శిక్షించాలి



**నర్సంపేట తెలంగాణ సేన** :నల్లబెల్లి మండలంలో విఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న కల్పన కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపుల కారణంగా ఆత్మహత్య యత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కల్పన ని పరామర్శించిన వరంగల్ జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి ఈ సంధ్బంగా మాట్లాడుతూ... వీఆర్ఏ కల్పన, వేధింపులకు గురి చేస్తూ ఆత్మహత్యకు కారణమైన వారిని శిక్షించాలి.. నల్లబెల్లి తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏ కల్పనను లైంగిక వేధింపులకు గురి చేస్తూ,తప్పుడు ధ్రువపత్రాలు ఇవ్వాలని మానసికంగా వేధిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులుపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.. మహిళా అధికారులను ప్రభుత్వ కార్యాలయాలలో స్వేచ్ఛగా పనిచేసుకోనీయకుండా, ప్రతిరోజు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుగుతూ అధికారులను వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం, వీఆర్ఏ కల్పన ఆత్మహత్యకు గల కారణాలను తన సూసైడ్ నోట్ లో లెటర్ లో తెలిపిన విధంగా బాధ్యులందరినీ వెంటనే కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం..ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి , బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, రవి చిన్నరాథోడ్, పెరుమండ్ల రవి, పార్టీ నాయకులు పాల్గొన్నారు..

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
బుధవారం 10- 09 - 2025

# మేడారం జాతర రెండో పంటకు నష్ట పరిహారం ఇవ్వాలి అని మంత్రి సీతక్క ని కలిసిన రైతులు



**ములుగు తెలంగాణ సేన :** సానుకూలంగా స్పందించి రైతులకు నష్ట పరిహారం కోసం కలెక్టర్ ను ఆదేశించిన మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు ఈ రోజు తాడ్వాయి మండలం మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్ లో రైతు సహకార సొసైటీ చైర్మన్ పులి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలం గౌరవ అధ్యక్షులు అనంత రెడ్డి, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్కకి మేడారం జాతర సమయంలో మేడారం, రెడ్డి గూడెం, ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు, నార్లపూర్, వెంగ్లాపూర్ గ్రామాలలో రెండో పంట నష్టపరిహారం ఇవ్వాలి అని వినతి పత్రం ఇచ్చి మంత్రి సీతక్కకి సమస్య వివరించడం జరిగింది మేడారం జాతర సమయంలో భక్తుల వాహనాలు పార్కింగ్ కోసం వేయి మంది రైతు ల భూములు సుమారుగా 1500 వందల ఎకరాలు నష్ట పోతున్నట్లు తెలపగ సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే నష్ట పరిహారం కోసం రైతుల సర్వే చేసి నష్ట పరిహారం ఇవ్వాలి అని ప్రక్కన ములుగు కలెక్టర్ టీ ఎస్ దివాకర ను, ములుగు %=బా=%, తాడ్వాయి తహసీల్దార్ లను ఆదేశించారు అనంతరం రైతు సొసైటీ అధ్యక్షులు పులి సంపత్ గౌడ్, అనంత రెడ్డి లు మాట్లాడుతూ కొంతమంది బీజేపీ బిఆర్ స్ నాయకులు రైతు పేరుతో రాజకీయం చేస్తూ గతం లో రాష్ట్రము అధికారం లో ఉండి ఏం చేయకుండా ఈరోజు సర్పంచ్ ఎన్నికలు వస్తున్నాయ్ కాబట్టి రాజకీయ పబ్బం గడుపు కోవాలి అని చూస్తున్నారు అని అన్నారు గతం లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ జెడ్పీ ఛైర్పర్సన్, మంత్రులు గా ఈ ప్రాంతం వాళ్ళు ఉండి ఏం చేసారో ప్రజలు గమనించాలి అని కేంద్రం లో 11 సంవత్సరాల నుండి అధికారం లో ఉన్న బీజేపీ నాయకులు ఏం చేస్తున్నారో చెప్పాలి అని, ఈ సారి జాతర కు చరిత్ర లో ఉహించని స్థాయిలో మేడారం మాస్టర్ ప్లాన్ 236.2 కోట్ల రూపాయలు మంత్రి సీతక్క మంజూరు చేస్తే అది ఓర్వలేక జాతర ప్రాచుర్యం దెబ్బ తినేల వ్యవరస్తున్న నాయకుల విధానం ప్రజలు గమనిస్తున్నారు అని తెలంగాణ వచ్చాక అధికారం లో ఉన్న బిఆర్ స్ ప్రభుత్వం మేడారం ప్రాంతం కు వాళ్ళు చేసింది శూన్యం అని దేవుళ్ళ పేరుతో రాజకీయం చేసే వాళ్ళు నాశనం అయినట్లు చరిత్ర లో ఉంది అని గుడి అభివృద్ధి వేరు, రైతులకు నష్టపరిహారం విషయం వేరు అని రైతు పేరు తో రాజకీయం చేసేవాళ్ళు మంత్రి కి లేదా కలెక్టర్ కు దరఖాస్తు ఇవ్వకుండా స్థానిక ఎన్నికల లో ప్రచారం ల రాజకీయం చేయడం సిగ్గు చేటు అని మంత్రి సీతక్క గారిని బద్నామ్ చేయాలి అని చూస్తే ఊరుకోం అని అన్నారు.గత ప్రభుత్వం లో బాబు రెడ్డి కి సంబంధించిన భూమి ప్రభుత్వం బలవంతం గా గుంజుకొని ఎలాంటి నష్టపరిహారం ఇవ్వనప్పుడు ఏం చేసారో చెప్పాలి అని అన్నారు రైతులకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు దసర పండుగ తర్వాత మంత్రి సీతక్క, కలెక్టర్ ఆధ్వర్యంలో జాతర కు నష్ట పోతున్న రైతులు అందరితో సమావేశం పెడుతున్నట్లు తెలిపారు సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి ఉన్న మా ప్రాంతం రైతుల సమస్య ను అడిగిన వెంటనే పరిష్కారం చూపిన మంత్రి సీతక్క కి ఈ ప్రాంతం రైతాంగం తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ముజఫర్, వీరేల వెంకన్న, జంగా వెంకటేష్,చెర్ప వీరమోహన్ రావు, రాజయ్య, బాపురెడ్డి పోడెం బాబు తదితరులు పాల్గొన్నారు

# విద్య రంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి







**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ :** మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09 (తెలంగాణ సేన) : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలం కాజీపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు పట్టిక, మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్య రంగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బిల్లుల చెల్లింపులు సులభతరం అవుతాయని తెలిపారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంగన్వాడి పరిధిలో గర్భిణులు, బాలింతలు, పిల్లల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సకాలంలో లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం ఉన్న పిల్లలను గుర్తించి సాధారణ స్థితికి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, వంట సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్య అందించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించి, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్మిస్తున్న ఇంటర్మీడియట్ అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం వైద్య సేవలను వేగంగా, మరింత మెరుగ్గా అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగమ శాస్త్రము ప్రకారం ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రారంభం**





**వేములవాడ, సెప్టెంబర్ 9 (తెలంగాణ సేన) :** పనుల పురోగతి పై సమీక్షా సమావేశం,అనంతరం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, ఆలయ ఈఓ రమా దేవి రాజన్న భక్తులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులు మొదలు అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. మంగళవారం రాజన్న ఆలయ ఈఓ ఛాంబర్ లో రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనుల పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఎండోమెంట్ కమిషనర్ తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఆలయ ఈఓ రమా దేవి పాల్గొన్నారు..ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఆగమ శాస్త్ర ఆధారంగా ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు శీఘ్ర దర్శనం, ఒక ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేలా ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. రాజన్న ఆలయ విస్తరణ పనులను జూన్ 15వ తేదీన ప్రారంభం చేస్తామని గతంలో తెలిపినట్లుగానే యాదృచ్ఛికంగా అదే రోజు రాజన్న ఆజ్ఞతో పనులు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. శృంగేరి పీఠాధిపతుల సూచనలతో రాజన్న ఆలయాన్ని విస్తరణ చేపడుతున్నట్లు తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి టెండర్లు పిలిచామని, వీటిలో ఆలయ విస్తరణకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి విడత కింద 76 కోట్లు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి తెలిపారు. ఆలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కైంకర్య సేవలు, ఏకాంత, ఇతర సేవలు యధావిధిగా నిరంతరాయంగా కొనసాగుతాయని తెలిపారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు జరిగే సమయంలో వేములవాడ క్షేత్రంలో భీమేశ్వర ఆలయంలో భక్తులకు దర్శనం ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.రాజన్న ఆలయ పనులను స్వంత ఇంటి నిర్మాణం చేస్తున్నట్టు భావించి పనులు చేయాలని, భీమేశ్వర ఆలయంలో ఇప్పటికే షెడ్స్ పనులు చివరి దశలో ఉన్నాయని, ఫ్లోరింగ్ పనులు త్వరలోనే ప్రారంభం చేసి పూర్తి చేస్తామని తెలిపారు.

# ఈనెల 13వ తేదిన జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్ గారు**



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 9 (తెలంగాణ సేన) :** 13-09-2025 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు,వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని ,డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

# నిజాయితీ చాటుకున్న స్కూల్ వ్యాన్ డ్రైవర్ ఆంజనేయులు



**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన సెప్టెంబర్ 9:** మహబూబాబాద్ పట్టణంలోని లండన్ కిడ్స్ స్కూల్ కి చెందిన స్కూల్ వ్యాన్ సోమవారం సాయంత్రం పిల్లలను దింపడానికి వేమనూరు వెళ్లి పిల్లలను దింపి వస్తున్న క్రమంలో రోడ్ పై ఒక బ్యాగ్ దొరకడం జరిగింది. వ్యాన్ డ్రైవర్ పొదిల ఆంజనేయులు ఆ బ్యాగ్ విప్పి చూడగా అందులో 52000/- రూపాయలు ఉండడం జరిగింది. ఆ డ్రైవర్ ఆ బ్యాగ్ తీస్కొని పాఠశాల కరెస్పాడెంట్ బూర పూర్ణచందర్ కి తెలియజేయడం జరిగింది, మరుసటి రోజు ఆ గ్రామానికి పిల్లల్ని తీసుకొచ్చే క్రమంలో ఆ గ్రామస్థులకు బ్యాగ్ విషయం తెలియజేయడం జరిగింది. మంగళ వారం రోజున సాయంత్రం వేమునూరు దగ్గరలో ఉన్న రాములు తండాకి చెందిన గుగులోత్ ప్రవీణ్ తనదే అని పాఠశాల కి ఫోన్ చేయడం జరిగింది, అతనిదే అని నిర్ధారించక పాఠశాల డైరెక్టర్ పూర్ణ చందర్, ప్రిన్సిపాల్ హిమ బిందు, డ్రైవర్ ఆంజనేయులు గుగులోత్ ప్రవీణ్ కి 52000/- అప్పజెప్పడం జరిగింది. అతడు పాఠశాల యాజమాన్యంకు మరియు డ్రైవర్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం

**ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్**

**కక్షిదారులు సద్వినియోగ పరచుకోవాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ విజ్ఞప్తి**



**నిర్మల్:సెప్టెంబర్ 09:తెలంగాణ సేన న్యూస్. :** ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన , తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఎస్పీ తెలపడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..13.09.2025 రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు.ఇందులో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు.అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కావున, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**తహసీల్దార్ కు విన్నవించిన ముధోల్ వాసులు**



**ముధోల్:సెప్టెంబర్ 09:తెలంగాణ సేన న్యూస్.:** ముధోల్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ముధోల్ మండల నాయకులు మంగళవారం తాసిల్దార్ శ్రీలతకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకొర సర్వే చేయకుండా పూర్తిగా సర్వే చేపట్టి నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వాగులు,చెరువులు పక్కనున్న పంట చేనుల రైతులతో పాటు ఇతర రైతులకు కూడా అధిక మొత్తంలో నష్టం వాటిల్లిందని తెలిపారు.క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టి పెద్ద,మధ్య అని తేడా లేకుండా నష్టపోయిన ప్రతి చిన్న రైతుకు పరిహారం అందాలన్నారు.కనీసం ఎకరానికి 30 వేలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముధోల్ మండల నాయకులు కోరి పోతన్న. వీడీసీ అధ్యక్షులు రోళ్ల రమేష్. సుదర్శన్. మాజీ ఉప సర్పంచ్ మోహన్.జంబూల సాయిప్రసాద్. వరగంటి జీవన్,మాజీ సర్పంచ్ అనిల్, విడిసి అధ్యక్షులు విఠల్,మోహన్ యాదవ్,మైత్రి సాయినాథ్, బత్తినోళ్ల సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లకొల శ్వేత ప్రథమ వర్ధంతి హాజరైన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు



**తెలంగాణసేన :** మాజీ మంత్రి వర్యులు డా.సి.లక్ష్మారెడ్డి సతీమణి కీ.శే.చర్లకొల శ్వేత ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి స్వగ్రామం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీ పేట మండలం ఆవంచ గ్రామంలో విగ్రహావిష్కరణ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు , డా.సి.లక్ష్మారెడ్డి .శ్వేత గారి విగ్రహానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు అనంతరం ఆవంచ గ్రామం లో వెంకటేశ్వర స్వామి ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుజడ్చర్ల ప్రేమ్ రంగా గార్డెన్స్ లో జరిగిన ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై కీ.శే. శ్వేత చిత్రపటానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, అంజయ్య యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, గద్వాల బిఆర్ఎస్ ఇన్చార్జ్ బాస్ హనుమంతు నాయుడు,మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.

# విజ్ డమ్ హై స్కూల్ లో ఘనంగా జరిగిన తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు



**నర్సంపేట తెలంగాణ సేన :**విజ్ డమ్ హైస్కూల్ లో ఘనంగా జరిగిన తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు తెలంగాణ రాజకీయ, సామాజిక చైతన్య స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచి సాహిత్యంతో మన ప్రాంత అస్తిత్వాన్ని తట్టి లేపిన ప్రజాకవి, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని విజ్ డమ్ హైస్కూల్ లో ఘనంగా జరిపి, కాళోజి గారికి నివాళులు అర్పించినట్లు పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ జావేద్ తెలిపారు.పలుకుబడుల భాషకు పట్టం కట్టాలని నినదించిన ప్రజా కవి, ప్రజల్లో చైతన్య దీప్తిని వెలిగించి వారి గొంతుకగా బతికిన కాళోజి చిరస్మరణీయులని, వారి జయంతి మనందరికీ ఆదర్శనీయమని పాఠశాల డైరెక్టర్ జావేద్ గారు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు కాళోజి నారాయణరావు ని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని, వీరి జీవితం మనందరికీ ఆదర్శనీయమని సీనియర్ తెలుగు విషయోపాధ్యాయులు రాము గారు తెలిపారు. తెలంగాణ ఆచార వ్యవహారాలు, భాష, కట్టుబాట్లు ప్రత్యేకమని కాళోజి గారు విశ్వసించినట్లు ఇతర ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, తెలుగు విషయోపాధ్యాయులు రాము, స్వామి, భద్రయ్య, ఉమలత, కల్పన, వీరభద్రయ్య లతోపాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ ఈవెంట్




**కొత్తగూడ తెలంగాణ సేన :** రాష్ట్రంలోని 23 ఏకలవ్య పాఠశాలల విద్యార్థులతో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం నిర్వహించడానికి మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పోగుళ్లపల్లి ఏకలవ్య పాఠశాల వేదిక కానుంది.. .రాష్ట్రస్థాయిలో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయ డానికి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపడుతున్నారు....ఈ నెల 11 నుండి 13 వరకు జరగనున్న ఈ స్పోర్ట్స్ మీట్ సమావేశాన్ని ప్రారంభించడానికి మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, ప్రిన్సిపల్ సెక్రటరీ సీతామహాలక్ష్మి, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రాలు ముఖ్య అతిథులుగా పాల్గొనున్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం సురక్షితం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా, అనిత**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09 (తెలంగాణ సేన) :** జిల్లాలోని హాజీపూర్ మండలం చందనాపూర్ లో గల తెలంగాణ రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులందరూ సురక్షితంగా ఉన్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా, అనిత ప్రకటనలో తెలిపారు. దోమల నివారణలో భాగంగా పాఠశాల తరగతి గదులలో పిచికారి చేసిన దోమల మందు కారణంగా పాఠశాలలో 6, 7, 8 తరగతులు చదువుతున్న కొంతమంది విద్యార్థులకు అలెర్జీ వచ్చిందని, వారిని సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించి మంగళవారం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పిల్లల వైద్య నిపుణులతో మాట్లాడి విద్యార్థులకు వైద్య సేవలు అందించడం జరిగిందని, వారిలో ఒక విద్యార్థికి కళ్ళలో మంటలు ఉన్నందున చికిత్స అందించడం జరిగిందని, ప్రస్తుతం విద్యార్థులందరికీ ఆరోగ్యం సురక్షితంగా ఉందని తెలిపారు.

# బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**విద్యార్థి జన సమితి, జాతీయ బీసీ విద్యార్థి సంఘాలు**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09 (తెలంగాణ సేన) :** జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని సీజ్ చేసి, గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి జన సమితి, జాతీయ బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ సిసి రాకేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్, జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పూరెళ్ల నితీష్ లు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జీవో ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం కనీస సౌకర్యాలు లేకుండా ఫైర్, గ్రౌండు, గ్రిల్స్ వివిధ ఏ ఇతర ఎలాంటి అనుమతులు లేకుండా మెయిన్ రోడ్డుకు ఒక భవనంలో క్రింద షాపుల పైన స్కూల్ ను నిర్వహిస్తున్నారన్నారు. అదే స్కూల్ లో టై, బెల్ట్, బుక్స్, యూనిఫామ్ వివిధ స్టేషనరీ సామాన్లు అమ్ముతూ సూపర్ మార్కెట్ లాగా తయారుచేసి విద్యను వ్యాపారం చేస్తూ, అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ పై తక్షణమే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొని, సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని కోరారు.

# భారత్ సేవ సహకార ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేసిన కమిటీ సభ్యులు బొబ్బిళ్ళ మురళి



**చౌటుప్పల్, తెలంగాణ సేన న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణానికి చెందిన శ్రీనివాస్ రావు కి ఆధ్వర్యంలో భారత్ సేవ సహకార ఫోరం చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ బిఎస్-ఎస్ఎఫ్ అడ్వైజర్ మూర్తి సూచన మేరకు ఈ రోజు బొబ్బిళ్ళ మురళి భారత్ సేవా సహకార ఫోరం ట్రస్ట్ సభ్యులు చేతుల మీదుగా చౌటుప్పల్ చెందిన శ్రీనివాస్ రావు కి బియ్యం, నూనె, చింతపండు, కారం, గోధుమ పిండి, నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బసవరాజ్ శ్రీనివాస్ కి వారి బృందానికి శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
బుధవారం 10 - 09 - 2025

## శ్రీశైలం మల్లన్న ఆలయంలో సంప్రోక్షణ..




చంద్రగ్రహణం నేపథ్యంలో శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయ ద్వారాలను మూసివేసిన విషయం తెలిసిందే. గ్రహణం ముగిసిన తర్వాత సోమవారం వేకువ జామున 5 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి ఆలయ శుద్ధి, సంప్రోక్షణ నిర్వహించారు శ్రీశైలం : చంద్రగ్రహణం నేపథ్యంలో శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయ ద్వారాలను మూసివేసిన విషయం తెలిసిందే. గ్రహణం ముగిసిన తర్వాత సోమవారం వేకువ జామున 5 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి ఆలయ శుద్ధి, సంప్రోక్షణ నిర్వహించారు. అనంతరం ఉదయం 7.30 గంటల నుంచి భక్తులకు అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇచ్చారు. మధ్యాహ్నం 2.15 నుంచి 4 గంటల వరకు ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకున్న భక్తులకు స్పర్శ దర్శనాలకు అవకాశం కల్పించారు. రాత్రి 9 గంటలకు రెండో విడత స్పర్శ దర్శనం భక్తులకు అనుమతి ఇచ్చినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు.చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సోమవారం ఉదయం 5 గంటల వరకు ఉభయ దేవాలయాల ద్వారాలు మూసిసే ఉన్నాయి. శాస్త్రోక్తకంగా ఆలయ ద్వారాలు తెరిచి ఆలయ శుద్ధి సంప్రోక్షణ నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మహా మంగళహారతి పూజ నిర్వహించారు. భక్తులకు స్వామివారి అలంకార దర్శనానికి అనుమతించారు. ఉదయం నుంచి స్వామి అమ్మవార్ల దర్శనానికి వసతి గృహాల్లో వేచి ఉన్న భక్తులు దర్శనానికి అనుమతించడంతో 7.30 క్యూలైన్లలో భక్తులు అలంకార దర్శనానికి అనుమతి ఇవ్వగా.. ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రాన్ని జపిస్తూ శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇకపై ప్రతి రోజులాగానే అన్ని కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని ఈవో శ్రీనివాసరావు తెలిపారుఅన్నదాన ప్రసాదానికి దాతల విరాళం..శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన వితరణ పథకానికి పలువురు భక్తులు విరాళాలు సమర్పించారు. కర్నూలుకు చెందిన వీ రాజశేఖర్‌రెడ్డి రూ.1,00,116, హైదరాబాద్‌కు చెందిన గాయత్రి రూ.1,00,116 విరాళాలను ఆలయ పర్యవేక్షకులు కే శివప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారల దర్శనాలు చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి శేష వస్త్రంతో సత్కరించారు

## ఫార్మాసిటీలో గ్యాస్ లీకై కార్మికుడికి గాయాలు.. చికిత్స పొందుతూ మృతి



ఏపీలోని అనకాపల్లి పరవాడ ఫార్మాసిటీలో వరుస ప్రమాదాలు కొనసాగుతున్నాయి. అమరావతి : ఏపీలోని అనకాపల్లి పరవాడ ఫార్మాసిటీలో( వరుస ప్రమాదాలు కొనసాగుతున్నాయి. తాజాగా డెక్కన్ రెమెడీస్ పరిశ్రమలో రియాక్టర్ వద్ద గ్యాస్ లీకై ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కార్మికుడు నాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడి గాజువాక ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పరవాడ పోలీసులు వివరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు

## జగన్ వైఖరి కారణంగా రాయలసీమలో వైసీపీకి ఒక్క ఓటు కూడా రాని పరిస్థితి నెలకొంది

**జగన్ రాయలసీమ ద్రోహి అన్న జీవీ ఆంజనేయులు**

**యూరియా సంక్షోభం సృష్టించేందుకు వైసీపీ కుట్ర చేస్తోందని మండిపాటు**

**దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్**



వైసీపీ అధినేత జగన్ రాయలసీమకు తీరని ద్రోహం చేశారని, ఆయన పాలనలో ఆ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించారని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. జగన్ వైఖరి కారణంగా రాయలసీమలో ఆయనకు ఒక్క ఓటు కూడా లభించని పరిస్థితి నెలకొందని ఆయన వ్యాఖ్యానించారు. అధికారంలో లేకపోయినా వైసీపీ కుట్ర రాజకీయాలు మానడం లేదని, రైతుల ముసుగులో అన్నదాతలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.రాష్ట్రంలో కృత్రిమంగా యూరియా సంక్షోభాన్ని సృష్టించి, ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకు వైసీపీ నేతలు కుట్ర పన్నుతున్నారని జీవీ ఆంజనేయులు ఆరోపించారు. రైతు సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే, వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు హాజరై చర్చలో పాల్గొనాలని ఆయన సవాల్ విసిరారు. వారు సభకు వస్తే, రైతు సమస్యలపై చర్చించేందుకు ప్రత్యేకంగా గంట సమయం కేటాయించేందుకు కూడా తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనను ఆయన ప్రశంసించారు. సంక్షోభాలను సైతం అవకాశాలుగా మార్చుకోవడంలో చంద్రబాబును మించిన వారు లేరని కొనియాడారు. కరవు పీడిత రాయలసీమలో కియా వంటి అంతర్జాతీయ కార్ల కంపెనీని నెలకొల్పి, యువతకు ఉపాధి కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు. హంద్రీనీవా కాలువల ద్వారా సీమ పొలాలకు నీరందించి, ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని గుర్తుచేశారు.మరోవైపు, రానున్న రోజుల్లో రాయలసీమలో వైసీపీ ఉనికి కోల్పోవడం ఖాయమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు జోస్యం చెప్పారు. ఇటీవల జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో ఎదురైన పరాభవం నుంచి ఆ పార్టీ ఇంకా కోలుకోలేదని ఆయన ఎద్దేవా చేశారు.

# రేవంత్ పాలనలో ఉడ్తా తెలంగాణ.. ఈగల్ పేరిట బిల్డప్‌లు తప్ప ముఖ్యమంత్రి చేసిందేమీలేదు:

**హైదరాబాద్‌లో12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడటమే ఇందుకు నిదర్శనం**

**నెలల తరబడి మారువేశాల్లో శోధించి ఛేదించిన మహారాష్ట్ర పోలీసులు**

**డ్రగ్స్‌రాకెట్‌పై రాష్ట్ర పోలీసులకు సమాచారం లేకపోవడం విడ్డూరం**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోం మంత్రిగా ఉండటం దౌర్భాగ్యం**

**ఉప రాష్ట్రపతి ఎన్నికలకు బీఆర్ఎస్ ఎంపీలు దూరం**



కేటీఆర్ కేసీఆర్ పదేండ్ల పాలనలో అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం.. సీఎం రేవంత్‌రెడ్డి 22 నెలల పాలనలో ఉడ్తా తెలంగాణగా రూపుదిద్దుకున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు మండిపడ్డారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం.. సీఎం రేవంత్‌రెడ్డి 22 నెలల పాలనలో ఉడ్తా తెలంగాణగా రూపుదిద్దుకున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు మండిపడ్డారు. హైదరాబాద్‌లోని చర్లపల్లిలో రూ.12,000 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడటమే ఇందుకు నిదర్శనమని దుయ్యబట్టారు. దేశంలో అతిపెద్ద డ్రగ్స్ రాకెట్ గుజరాత్ తర్వాత తెలంగాణలో వెలుగుచూడటం దురదృష్టకరమని పేర్కొన్నారు. కొన్ని నెలల కిందట మహారాష్ట్ర పోలీసులు రాష్ట్రానికి వచ్చి, ఆ కంపెనీలో కూలీలుగా చేరి.. నెలల తరబడి పరిశోధించి నిర్ధారించుకున్న తర్వాత డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించారని చెప్పారు. హైదరాబాద్ నడిబొడ్డున ఇంతపెద్ద దందా జరుగుతుంటే తెలంగాణ పోలీసులకు కనీస సమాచారం లేకపోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోం శాఖ మంత్రిగా వ్యవహరించడం మన దౌర్భాగ్యమని విరుచుకుపడ్డారు. సోమవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'సీఎం రేవంత్‌రెడ్డి పొద్దున లేస్తే ఈగల్ అని, హైడ్రా అని, రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని, హోం శాఖను కావాలనే తనవద్ద పెట్టుకున్నానని బిల్డప్ ఇవ్వడం తప్ప చేసే పనేమీలేదు.. ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం వద్దకు వెళ్లి యాక్టింగ్ చేయడం.. లేదంటే సోషల్‌మీడియాలో ఏం పోస్టులు పెడుతున్నరో చూడటం.. రీట్వీట్ చేస్తే 20 రోజులు జైల్లో పెట్టడం.. కేసీఆర్‌మీద సీబీఐ కేసు బనాయించడం.. చిల్లర మాటలు మాట్లాడటం.. పిచ్చి పనులు చేయడం..' తప్ప ప్రజలను ఉద్ధరించిందేమీలేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో ఉన్న శ్రద్ధ పాలనపై లేదని మండిపడ్డారు.ముఖ్యమంత్రీ.. ముడుపులు ముట్టాయా?మహారాష్ట్ర పోలీసులు నెలల తరబడి పరిశోధించి డ్రగ్స్ రాకెట్ గుట్టును రట్టు చేస్తే.. సీఎం రేవంత్‌రెడ్డికి మాత్రం సోయిలేకపోవడం సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు. 'ముఖ్యమంత్రీ.. డ్రగ్స్‌వ్యవహారంలో నీకేమైనా ముడుపులు ముట్టాయా? అందుకే మౌనంగా ఉన్నారా? చర్లపల్లిలో రూ.12,000 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడితే తెలంగాణ పోలీసులకు కనీస సమాచారం రాలేదెందుకు? నీ ఈగల్ ఏం చేస్తున్నది? హైడ్రా ఎక్కడపోయింది? హోం శాఖ ఏంచేస్తున్నది?' అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంత పెద్దమొత్తంలో డ్రగ్స్ పట్టుబడితే సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం గణపతి నిమజ్జనం జరుగుతున్న ట్యాంక్‌బండ్ వద్దకు వెళ్లి డీజే సౌండ్స్‌తో కేసీఆర్ పాటలు పెడుతున్నారనే కారణంతో యువకుల సౌండ్‌బాక్స్‌లు గుంజుకోవడంలో తలమునకలై ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో పోలీసు బండ్లల్లో డీజిల్ పోసే దిక్కులేదని దుయ్యబట్టారు.ర్యలు తీసుకున్న తర్వాత మాట్లాడేదేమున్నది?ఎమ్మెల్సీ కవిత వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ అధినేత కేసీఆర్ అందరితో చర్చించి క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారని వెల్లడించారు. ఇక ఈ అంశంపై మాట్లాడేదేమీలేదని స్పష్టంచేశారు. బీఆర్ఎస్‌కు ఎవరైనా ఒకటేనని చెప్పారు. పార్టీ అధినేత తీసుకున్న నిర్ణయాన్ని తామందరం గౌరవిస్తామని పేర్కొన్నారు. ఇందులో భిన్నాభిప్రాయానికి తావులేదని పునరుద్ఘాటించారు. భవిష్యత్తులో పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.నేరాంగీకారం తర్వాత విచారణ ఎందుకు?కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఓ చానల్‌లో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడే అప్రూవర్‌గా మారి నేరాన్ని అంగీకరించారని పేర్కొన్నారు. గతంలో కడియం శ్రీహరి సైతం తాను కాంగ్రెస్‌లో చేరినట్టు చెప్పారని గుర్తుచేశారు. వారే నేరాన్ని అంగీకరించిన తర్వాత ఇక విచారణ అవసరం లేదని అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్పీకర్ గౌరవించాలని విజ్ఞప్తిచేశారు. ధిక్కరిస్తే బీఆర్ఎస్ న్యాయ పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టంచేశారు.రైతుల తరుఫున ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంయూరియా ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలోని 71 లక్షల మంది రైతులను అరిగోస పెడుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. అందుకే రైతుల తరుఫున బీఆర్ఎస్ పార్టీ ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉంటుందని ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్.. పార్లమెంటరీ పార్టీ నేత బీఆర్ సురేశ్‌రెడ్డి, ఎంపీలు, పార్టీ ముఖ్యులతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, రాధాకృష్ణన్ మంచివారే.. అయినా వారు ఇండియా, ఎన్డీయే కూటమిల తరుపున బరిలో ఉన్నారని గుర్తుచేశారు. రెండు కూటములకు బీఆర్ఎస్ ఏనాడూ మద్దతివ్వలేదని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీలు ఓటు వేయవద్దని నిర్ణయించినట్టు వివరించారు. ఎన్నికలను బహిష్కరించడం ప్రజాస్వామ్యంలో మంచిదికానప్పటికీ నోటా లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో దూరంగా ఉండాల్సి వస్తున్నదని వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్‌కు ఉపరాష్ట్రపతి ఎన్నికల కంటే రైతుల ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టంచేశారు.ముఖ్యమంత్రీ.. డ్రగ్స్ వ్యవహారంలో నీకేమైనా ముడుపులు ముట్టాయా? అందుకే మౌనంగా ఉన్నారా? చర్లపల్లిలో రూ.12,000 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడితే తెలంగాణ పోలీసులకు కనీస సమాచారం రాలేదెందుకు? నీ ఈగల్ ఏం చేస్తున్నది? హైడ్రా ఎక్కడపోయింది? హోం శాఖ ఏంచేస్తున్నది

# సీపీగెట్‌లో మహిళల హవా.. 1




0 నుంచి సీట్ల భర్తీకి వెబ్ కౌన్సెలింగ్ రాష్ట్రంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన సీపీగెట్-25 ఫలితాలు విడుదలయ్యాయి. మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వుడిత్యాల బాలకిష్టారెడ్డి ఫలితాలు విడుదల చేశారు. ఈసారి మొత్తంగా 93.83% పాస్ రాష్ట్రంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన సీపీగెట్-25 ఫలితాలు విడుదలయ్యాయి. విద్యామండలి కార్యాలయంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వుడిత్యాల బాలకిష్టారెడ్డి ఫలితాలు విడుదల చేశారు. ఈ ఫలితాల్లో మహిళలు సత్తాచాటారు. 35వేలకు పైగా మహిళలు పరీక్షలకు హాజరైతే 32వేల మంది క్వాలిఫై అయ్యారు. పురుషులు 19వేల మంది హాజరైతే 18వేల మంది అర్హత సాధించారు. ఈసారి మొత్తంగా 93.83% మంది పాస్ అయ్యారు. వెబ్ కౌన్సెలింగ్ ఈ నెల 10 నుంచి ప్రారంభంకానున్నది. మొత్తం మూడు విడతల్లో సీట్లు భర్తీచేస్తారు. 10 నుంచి 15 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, 18న సర్టిఫికెట్ వెరిఫికేషన్, 18-20 వరకు వెబ్ ఆప్షన్లు, 20న వెబ్ ఆప్షన్ల ఎడిటింగ్, 24న మొదటి విడత సీట్లు కేటాయిస్తారు. సీట్లు పొందిన వారు 27లోగా కాలేజీల్లో రిపోర్ట్‌చేయాలి. 29 నుంచి రెండో విడత కౌన్సెలింగ్ ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్లు పురుషోత్తం, మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, వీసీలు ఎం కుమార్ తదితరులు పాల్గొన్నారు.సీట్లు ఎక్కువ.. క్వాలిఫై అయ్యింది తక్కువపీజీ కోర్సుల్లో చేరే వారి సంఖ్య ఏటా తగ్గుతున్నది. దీంతో సీపీగెట్‌కు దరఖాస్తులు పడిపోతున్నాయి. పలు కీలక కోర్సుల్లో ఉన్న సీట్ల కంటే క్వాలిఫై అయిన వారి సంఖ్య తక్కువగా ఉండటం గమనార్హం. అత్యధిక డిమాండ్ ఉండే ఎంకాంలో 6,562 సీట్లుంటే, 3,858 మంది మాత్రమే క్వాలిఫై అయ్యారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో 3,607 సీట్లకు 3,291 మంది మాత్రమే క్వాలిఫై అయ్యారు. ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్‌లో 2,950 సీట్లకు 1,936, ఎమ్మెస్సీ గణితంలో 3,648 సీట్లకు 2,070, ఎమ్మెస్సీ ఫిజిక్స్‌లో 1,767 సీట్లకు 1,122 మంది చొప్పున మాత్రమే క్వాలిఫై అయ్యారు. క్వాలిఫై అయి న వారు అంతా చేరుతారా? అంటే అనుమానమే. సీట్ల సంఖ్య ఎక్కువగా ఉండి దరఖాస్తులు తక్కువగా వచ్చిన ఏడు కోర్సులకు పరీక్షలు నిర్వహించలేదు. ఎంఏ అరబిక్, కన్నడ, మ రాఠి, పర్షియన్, థియేటర్ ఆర్ట్స్, ఎలక్ట్రానిక్స్, సెరికల్చర్ కోర్సులకు పరీక్ష లేకుండా వచ్చిన వారికి వచ్చినట్టు సీట్లు కేటాయించనున్నారు

# 40వేల మంది టీచర్లపై 'టెట్' కత్తి.. రెండేండ్లల్లో పాసైతేనే ఉద్యోగం..



లేదంటే ఊస్ట్ రాష్ట్రంలో సర్కారు టీచర్ల ఉద్యోగాలకు టెట్ రూపంలో భారీ ప్రమాదం వచ్చిపడింది. ఇటీవలి సుప్రీంకోర్టు తీర్పు వేల సంఖ్యలో టీచర్లకు నిద్రను దూరం చేసింది. సుప్రీంకోర్టు తీర్పుతో కలవరపడుతున్న ఉపాధ్యాయులురివ్యూ పిటిషన్ దాఖలు చేయాలంటున్న సంఘాలుడింది. ఇటీవలి సుప్రీంకోర్టు తీర్పు వేల సంఖ్యలో టీచర్లకు నిద్రను దూరం చేసింది. అయితే రెండేండ్లలో టెట్ పాస్‌కావాలి.. లేదా టీచర్ ఉద్యోగం వదులుకోవాలి. టెట్‌పై ఆగస్టు 31న సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ప్రకారం టీచర్లంతా రెండేండ్లలోపు టెట్ పాస్‌కావాల్సిందే. కేవలం ఐదేండ్లలోపు సర్వీస్ ఉన్నవారికి మాత్రమే టెట్ నుంచి మినహాయింపు ఉంది. ఈ ఐదేండ్లలోపు సర్వీస్ ఉన్నవాళ్లు కూడా పదోన్నతి పొందాలంటే మాత్రం టెట్ పాస్ కావాల్సిందే.40 వేల మందిపై ఎఫెక్ట్..రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖలో 1.07లక్షల మంది టీచర్లు పనిచేస్తున్నారు. వీరిలో పదవీ విరమణకు ఐదేండ్లలోపు సర్వీస్ ఉన్న వారు 20 వేల మంది వరకు ఉంటారు. వీరికి టెట్ అవసరం లేదు. రాష్ట్రంలో టీచర్ రిక్రూట్‌మెంట్‌కు టెట్ తప్పనిసరి ఉత్తర్వులు వచ్చిన తర్వాత మూడుసార్లు పోస్టులను భర్తీ చేశారు. 2012, 2017, 2024 మూడు డీఎస్సీల్లో టెట్ పాసైన వారు మాత్రమే భర్తీ అయ్యారు. వీరు 25 వేలలోపే ఉంటారు. ఇటీవల టెట్ పాసైన ఇన్‌సర్వీస్ టీచర్లు మరో 10వేల మంది వరకుంటారు. వీరందరినీ మినహాయిస్తే 40 వేల మంది వరకు టీచర్లు టెట్ లేకుండా కొనసాగుతున్నారు.ఆ మినహాయింపు రద్దయ్యినట్లే..విద్యాహక్కు చట్టం, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్సీటీఈ) నిబంధనల ప్రకారం టీచర్ల రిక్రూట్‌మెంట్‌కు సీటెట్, టెట్ అర్హత తప్పనిసరి. టీచర్లకు పదోన్నతులు కల్పించేందుకు సైతం టెట్ తప్పనిసరి అని ఎన్సీటీఈ స్పష్టంచేసింది. జాతీయంగా 23 ఆగస్టు 2010లో ఎన్సీటీఈ టెట్‌ను తప్పనిసరి చేస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. అయితే ఈ నోటిఫికేషన్‌కు ముందు రిక్రూట్ అయిన వారికి మాత్రం టెట్ నుంచి మినహాయింపునిచ్చింది. 2014 నవంబర్ 12న పైస్థాయి పదోన్నతులు పొందాలంటే మాత్రం టెట్ తప్పనిసరిచేస్తూ మరో నోటిఫికేషన్‌ను వెలువరించింది. ఈ నోటిఫికేషన్ల దరిమిలా మన రాష్ట్రంలో ఏప్రిల్ 1, 2010కి ముందు రిక్రూట్ అయిన వారికి టెట్ అవసరం లేదని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం జీవో -51ని జారీచేసింది. కొత్తగా రిక్రూట్ అయ్యే వారికి మాత్రమే టెట్ అవసరమని ఆయా జీవోలో స్పష్టంచేసింది. తాగాజా సుప్రీంకోర్టు టీచర్లందరూ రెండేండ్లలోపు టెట్ పాస్ కావాలని తీర్పునివ్వడంతో కలవరపడుతున్నారు.నిజంగా పరీక్షే..టెట్ సిలబస్.. ప్రశ్నపత్రాల సరళిని పరిశీలిస్తే టెట్ నిజంగా పంతుళ్లకు పరీక్షే అని చెప్పవచ్చు. ప్రస్తుత తరం అభ్యర్థులు టెట్‌లో గట్టెక్కలేకపోతున్నారు. ఇటీవలి కాలంలో టెట్ ఉత్తీర్ణతశాతం చాలా తక్కువగా ఉంటున్నది. మార్కులు) మార్కులు సాధించాల్సి ఉండగా, ఓసీ విద్యార్థులు 90 మార్కులు తెచ్చుకోవాల్సిందే. స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం ఉపాధ్యాయులు తమకు సంబంధంలేని గణితంలో 60 మార్కులకు టెట్ రాయాలి. ఇక సైన్స్ కంటెంట్‌లో కేవలం 24 మార్కులే ఉం డగా, దీంట్లో ఫిజిక్స్, రసాయన శాస్త్రాలున్నా యి. సాంఘికశాస్త్రం పేపర్ రాసే వారు భాష 30 మార్కులు, ఇంగ్లిష్ 30 మార్కులకు పరీక్ష రాయాల్సి ఉంది. దీంతో అత్యధికులు టెట్‌లో బోల్తాపడుతున్నారు

# కేంద్ర 'గణన' ఓ ఎత్తుగడ



కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఇది రాహుల్‌గాంధీ సాధించిన విజయమని కాంగ్రెస్ నాయకులు సంబురపడుతున్నారు. కానీ, ప్రధాని ఎత్తుగడలను పరిశీలిస్తే అసలు విషయం బోధపడుతుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కులగణనపైనే ప్రధానంగా ప్రచారం సాగింది. కులగణన జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా.. కులం పేరుతో విడదీయడానికి ప్రయత్నిస్తున్నారని, విడిపోతే చెడిపోతామని కులగణనకు వ్యతిరేకంగా ప్రధాని మోదీ బలంగా గళం వినిపించారు. తీరా చూస్తే మహారాష్ట్రలో బీజేపీ కూటమి భారీ విజయం సాధించింది. బీజేపీ మొదటినుంచి కులగణనను వ్యతిరేకిస్తూ వచ్చింది. 'హిందువులం బంధువులం' అనే ఆర్‌ఎస్‌ఎస్ నినాదం పైకి వినిపించకపోయినా.. కాంగ్రెస్, ఇతర పక్షాలు కులగణన అంశాన్ని తెరపైకి తెచ్చిన ప్రతీసారి విడిపోతే చెడిపోతామని బీజేపీ చెబుతూ వస్తున్నది. అలాంటి బీజేపీ ప్రభుత్వం హఠాత్తుగా ఈసారి జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టనున్నట్టు ప్రకటించడం గమనార్హం. ఈ మేరకు ఏప్రిల్ 30న జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. మన దేశంలో తొలుత బీహార్‌లో కులగణన జరిగింది. తర్వాత తెలంగాణ, కర్ణాటకలో నిర్వహించారు. కర్ణాటకతోపాటు తెలంగాణలో కులగణన తప్పులతడకగా ఉందని విమర్శలు వచ్చాయి. తమ కులం జనాభాను తగ్గించారని కొన్ని సామాజికవర్గాలు ఆరోపణలు చేశాయి. అధికార పార్టీ నాయకులు సైతం కులాల లెక్కలు సరిగ్గా లేవని విమర్శించారు. ఆయా రాష్ట్రాల్లో జరిగిన కులగణన రాజకీయంగా ఉపయోగపడవచ్చేమో కానీ, అవి చట్టబద్ధం కావు. జనాభా లెక్కల సేకరణ అంశం కేంద్రం పరిధిలోనిది కావడమే అందుకు కారణం. ఆ విషయం తెలిసినా రాజకీయ కారణాలతో కొన్ని రాష్ట్రాలు కులాల లెక్కలు తీస్తూనే ఉన్నాయి. కులగణన చేపట్టాలని భారత్ జోడో యాత్ర సమయంలో రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఇది రాహుల్ విజయమని కాంగ్రెస్ నాయకుల ప్రచారం. ఇది సమాజ్‌వాదీ పార్టీ విజయమనేది అఖిలేష్ యాదవ్ అభిప్రాయం. ఇది మన విజయమని బీహార్ పాలకుల వాదన. జనతా దళ్, లోక్ జనశక్తి, ఎన్సీపీ, డీఎంకే పార్టీలు తమ విజయమని చెప్పుకోగా, బీజేపీ మిత్రపక్షాలు జేడీయూ, ఎల్‌జేపీ (రాం విలాస్ పాశ్వాన్) పార్టీలు తమ విజయమని ప్రకటిస్తున్నాయి. కులగణన డిమాండ్ చేయడమంటే దేశ ద్రోహమేనని, దేశాన్ని కులం పేరుతో విభజించే ప్రయత్నమని మొన్నటివరకు విమర్శించిన బీజేపీ సైతం ఇది మోదీ సామాజిక విప్లవమని గొప్పగా చెప్తున్నది. ఈ విజయం ఎవరిదనే విషయాన్ని పక్కనపెడితే ఇప్పటి వరకు స్వతంత్ర భారతంలో కులగణన చేయలేదనేది వాస్తవం. కులగణన వల్ల దేశంలో ఏ సామాజికవర్గం వారు ఎంత మంది ఉన్నారనే విషయం తేటతెల్లమవుతుంది. తద్వారా సామాజిక, రాజకీయరంగాల్లో ఆయా కులాలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం వద్ద లెక్కలు అందుబాటులో ఉంటాయి. అయితే, కులగణన తమ విజయమని కాంగ్రెస్ చెప్పుకొంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఐదు దశాబ్దాల పాటు అధికారంలో ఉన్నా సామాజిక న్యాయం కోసం కులగణన చేయాలనే ఆలోచన రానందుకు కూడా కాంగ్రెస్ బాధ్యత వహించాలి. కులగణనను అంత తీవ్రంగా వ్యతిరేకించి, చివరకు బీజేపీ నాయకులూ ఊహించని, ఆశించని విధంగా ఎలాంటి ముందస్తు ప్రచారం లేకుండా హఠాత్తుగా మోదీ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.దీనివల్ల తాత్కాలికంగా రాహుల్‌గాంధీకి క్రెడిట్ రావచ్చు. కానీ, కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకునే మోదీ ఆ పార్టీకి ఉపయోగపడే నిర్ణయం తీసుకుంటారా? ఇక్కడే అసలు మతలబు ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్ చేతిలో ఉన్న ఏకైక ఆయుధం కులగణన. మైనారిటీ మంత్రం కూడా కాంగ్రెస్‌ను గట్టెక్కించలేకపోతున్నది. కాంగ్రెస్ ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది. తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాలు రెండేండ్లలోపే తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్నాయి. తెలంగాణలో పాలన, హామీ ల అమలు చూసి తమను గెలిపించాలని మహారాష్ట్రలో కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేసింది. కానీ, బీజేపీకి ఊహించని మెజారిటీ వచ్చిం ది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు ప్రయోజనం కలిగించే నిర్ణయం మోదీ ఎందుకు తీసుకుంటారు? కాంగ్రెస్ చేతిలో ఉన్న చివరి ఆయుధాన్ని సైతం లాగేసుకోవడానికే మోదీ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. సాధారణంగా 2025లో జనాభా లెక్కల సేకరణ ప్రారంభం కావాలి. లెక్కల సేకరణ పూర్తయిన తర్వాత అధికారికంగా ప్రకటించడానికి రెండేండ్ల సమయం తీసుకుంటారు. ఇప్పటికే ఈ ఏడాది ప్రథమార్ధం చివరికి వచ్చేశాం. ఇంకా జనాభా లెక్కల సేకరణ మొదలుకాలేదు. అంటే 2029లో జరిగే పార్లమెంట్ ఎన్నికల నాటికి జనాభా లెక్కల సేకరణ పూర్తి చేసి, అధికారికంగా ప్రకటించే అవకాశాలు తక్కువే. కులగణన చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకున్నందున ఇకపై కులగణన కోసం కాంగ్రెస్ డిమాండ్ చేయలేదు. ముందుగానే రాహుల్‌ను మోదీ కట్టడి చేసేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అంశానికి, కులగణన నిర్ణయానికి ఓ సారూప్యత ఉన్నది. 2004 ఎన్నికలకు ముందు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఇవ్వాలని డిమాండ్ చేయగా, ఉచిత విద్యుత్తు ఇస్తే కరెంట్ తీగలు బట్టలు ఆరేసుకోవడానికి పనికొస్తాయని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయాక టీడీపీ తొలి సమావేశంలోనే తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్తు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. సంస్కరణలవాది అని బాబును ఆకాశానికెత్తిన మీడియా సైతం ఏంటీ ఈ యూటర్న్ అని విమర్శించింది. ఈ హామీ అసలు ఉద్దేశం ఏమిటనేది పార్టీ నేతలకు చంద్రబాబు వివరించారు. 'మనం ఉచిత విద్యుత్తు సాధ్యం కాదని వాదించినంతకాలం అది కాంగ్రెస్‌కు మైలేజీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో సైతం ఇదే ప్రధాన అంశమైతే మనకు ఇబ్బంది. యూటర్న్ అని మీడియా చెప్పినా ఫర్వాలేదు. మేం కూడా ఉచిత విద్యుత్తు ఇస్తామని ప్రకటిస్తే ఆ అంశం ఎన్నికల్లో ప్రధానాంశం కాకుండాపోతుంది. మనకు కావలసింది అదే' అని చంద్రబాబు పార్టీ నేతలతో చెప్పారు. ఇప్పుడు మోదీ సరిగ్గా అదే చేశారు.

# పొరుగుకు నీటికోట తాళాలు



తలాపున పారుతున్న గోదారిగంగను కొండలెక్కించుకున్నం. సాగునీటికి, తాగునీటికి ఢోకా లేకుండా వరుస ఎత్తిపోతలతో నీటికి నడకలు నేర్పినం. నీరు పారింది. తెలంగాణ సాగు బాగుపడింది. నెర్రెలుబారిన నేల దేశానికే అన్నపూర్ణగా ఎదిగింది. ఇదంతా కేసీఆర్ సాధించిన విజయ గాథ. కానీ, ఇప్పుడు మన నీటికోట తాళాలను తెలంగాణ విరోధుల చేతికిస్తున్నారు. గోదారిని చెరబట్టేందుకు పొరుగు సీఎం చంద్రబాబు, దూరాలకు తరలించుకుపోయేందుకు ప్రధాని మోదీ ఎత్తులు వేస్తున్నారు. గోదారిని కొల్లగొట్టి, తెలంగాణను ఎండబెట్టే దారుణానికి ఒడిగడుతున్నారు. చంద్రబాబు పోలవరం రిజర్వాయర్‌ను విస్తరించి బొల్లపల్లి రిజర్వాయర్‌కు అటునుంచి బనకచర్లకు నీటిని మళ్లించేందుకు పావులు కదుపుతున్నారు. 200 టీఎంసీలకుపైగా నీటిని ఎగరేసుకుపోయే పన్నాగమిది. జాతీయ ప్రాజెక్టుగా చెప్పుకొనే పోలవరంలో కేం ద్రం అనుమతి లేకుండానే మార్పులుచేర్పులు చేయాలంటే సాధ్యమా? అంటే ఢిల్లీ మిలాఖతు కూడా ఇందులో ఉందని స్పష్టంగా అర్థమవుతున్నది. దరఖాస్తులు లేవు, అనుమతులూ లేవు. కానీ, పోలవరం-బనకచర్ల లింకుకు కేంద్రం రూ.3 వేల కోట్లు ఇస్తానని చెప్పడమే అందుకు తార్కాణం. చంద్రబాబు అధికారంలోకి రాగానే బనకచర్లను ఎత్తుకోవడం, అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన కొత్తలోనే ఇదే అదనుగా గోదావరి-కావేరి అనుసంధానం ప్రతిపాదనను కేంద్రం బయటకు తేవడం కాకతాళీయం ఏమీ కాదు. పోలవరాన్ని పరుగులు పెట్టించడానికి ఏకంగా ప్రధాని రంగంలోకి దిగడం గమనార్హం. గోదారి జలాలు తెలంగాణకు దక్కకుండా ఎగరేసుకుపోయి ఎక్కడెక్కడో జలసంతర్పణ చేస్తామనటం విడ్డూరం. ఏపీ, కేంద్రం ఈ విషయంలో తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయనేది నూటికి నూరుపాళ్ల వాస్తవం. ఇలా రెండువైపుల నుంచి జరుగుతున్న దాడి వల్ల తెలంగాణ ప్రయోజనాలు గోదారిలో మునిగిపోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ జలదోపిడీకి సీఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండింతలుగా వంతపాడుతున్నది. ఒకటి, తెలంగాణ గోదారి జలాల హక్కులను కాపాడటంలో నిర్లిప్తంగా ఉండిపోవడం. రెండు, తెలంగాణ గోదారి జలాలు గరిష్ఠంగా వినియోగించుకునేందుకు మహత్తరమైన వ్యవస్థను కలిగిన కాళేశ్వరాన్ని కేవలం మేడిగడ్డలోని ఒక్క పిల్లర్ కుంగిపోయిందనే సాకుతో కాటగలపడం. మన ప్రాజెక్టులను మనమే నిర్వీర్యం చేసుకొని పొరుగువారి, ఇంకా అవతల ఉన్నవారి ప్రాజెక్టులు నింపేందుకు నీటిని వదిలేయడం మన కన్నును మనమే పొడుచుకోవడం తప్ప మరొకటి కాదు. పొరుగు రాష్ట్రం, కేంద్రం అడుగడుగునా కాళ్లల్లో కట్టెలు పెట్టినా తెలంగాణ నీటిహక్కును కాపాడేందుకు కేసీఆర్ తెగించి కొట్లాడారు. కాళేశ్వరం వంటి అద్భుతమైన, అద్వితీయమైన ప్రాజెక్టును కట్టారు. కానీ, ఇప్పుడు అదంతా గోదారిలో కలిపి పొరుగు జలదోపిడీకి గేట్లు ఎత్తేందుకు సిద్ధమయ్యారు కాంగ్రెస్ పాలకులు. పైనుంచి మహారాష్ట్ర ప్రాజెక్టుల వల్ల గోదారి నీళ్లు మనకు ఎటూరావు. దిగువన వస్తాయన్న చోట కట్టిన ప్రాజెక్టును చేజేతులా చంపి పొరుగువారికి తోడుపడాలని తహతహలాడుతున్నారు. మరి తెలంగాణ ప్రజానీకం, ముఖ్యంగా రైతాంగం ఏం కావాలి? అనేది ప్రశ్న.

# కాఫీ తాగడానికే కాదండోయ్ ఇలా తలస్నానం చేస్తే

# తెల్లజుట్టు నల్లగా మారి పొడుగ్గా పెరుగుతుందట..

జుట్టు బలంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడుతుంది. ఇందుకోసం కాఫీ పౌడర్‌లో కావాల్సినంత కొబ్బరి నూనె కలిపి తలకు పట్టించి 20 నిమిషాల పాటు అలాగే వదిలేయాలి. 20 నిమిషాల తర్వాత తలస్నానం చేసేయాలి. ఇలా కనీసం వారానికి రెండు సార్లు చేయాలి. కాఫీ పౌడర్ తో వారం లో 2 సార్లు ఇలా మాస్క్ వేసుకుంటే జుట్టు నల్లగా మారే అవకాశముంది. కాఫీ మంచి సౌందర్య సాధనంగా పనిచేస్తుంది. అందాన్ని కాపాడడంలో కాఫీ కీ రోల్ పోషిస్తుంది. కాఫీని వాడడం వల్ల చర్మానికి, జుట్టుకి ఎంతో మేలు చేస్తుంది. కాఫీ మిశ్రమంతో జుట్టు బలంగా, మెరుస్తూ ఉండేలా చేసుకోవచ్చు.. అదేలాగంటే కాఫీ పౌడర్ తో చేసిన హెయిర్ మాస్క్ కురులకు మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. జుట్టు బలంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడుతుంది. ఇందుకోసం కాఫీ పౌడర్‌లో కావాల్సినంత కొబ్బరి నూనె కలిపి తలకు పట్టించి 20 నిమిషాల పాటు అలాగే వదిలేయాలి. 20 నిమిషాల తర్వాత తలస్నానం చేసేయాలి. ఇలా కనీసం వారానికి రెండు సార్లు చేయాలి. కాఫీ పౌడర్ తో వారం లో 2 సార్లు ఇలా మాస్క్ వేసుకుంటే జుట్టు నల్లగా మారే అవకాశముంది. జుట్టు సంరక్షణలో కాఫీని వాడేందుకు మరో పద్ధతి కూడా ఉంది. ఇందుకోసం ఒక గిన్నెలో కప్పు పెరుగు, చెంచా కాఫీపొడి, అరచెక్క నిమ్మరసం వేసి బాగా కలుపుకోవాలి.. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పూర్తిగా పట్టించాలి. తలంతట పూర్తిగా అప్లై చేసిన అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే చాలు. ఈ ప్యాక్‌తో జుట్టుకు మంచి కండిషనర్‌లా పనిచేసి కేశాలకు మృదువు, మెరుపును తెస్తుంది. మరోక పద్ధతిలో ఒక స్పూన్ కాఫీ పొడి, మయోనైజ్, గ్లిజరిన్ తీసుకుని బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ





మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి శిరోజాల చివర్ల వరకు స్మూత్‌గా అప్లై చేసుకోవాలి. సుమారు అరగంట నుంచి 45 నిమిషాల పాటు ఆరనిచ్చి తక్కువ గాఢత కలిగిన షాంపుతో స్నానం చేస్తే చాలు. కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచి, శిరోజాలు చిట్లకుండా సంరక్షిస్తుంది.

**రూ.51 కోట్ల విలువైన బంగారు టాయిలెట్ చోరీ.. దొంగకు ప్రత్యేక శిక్ష!**

కాఫీ తో మరో పద్ధతిలో కూడా హెయిర్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం ఒక స్పూన్ కాఫీ పొడికి రెండు విటమిన్ ఈ క్యాప్సుల్స్ కలిపి తలంతటా రాసి అరగంట ఆరనివ్వాలి. ఆ తరువాత గోరు వెచ్చని నీటితో వాష్ చేసుకోవాలి. క్రమం తప్పకుండా తరచూ ఇలా చేస్తూ ఉంటే.. కొద్దిరోజుల్లోనే నల్లటి ఒత్తైన జుట్టు మీ సొంతమవుతుంది.

# ఒంట్లో కొలెస్ట్రాల్ మాయం చేసే బ్లాక్ చాక్లెట్.. మ్యాజిక్ తెలిస్తే





బ్లాక్ చాక్లెట్ తింటే గుండె పనితీరు కూడా మెరుగుపడుతుందని కొంతమంది ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. కొంతమందిలో బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల నొప్పులు కూడా తొలగిపోతాయి. దీనివల్ల శరీరానికి ఎంతో హాయి లభిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు తప్పకుండా బ్లాక్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది చాక్లెట్స్ అంటే దాదాపు అందరికీ ఇష్టమే.. అయితే, చాక్లెట్స్‌లో డార్క్ చాక్లెట్ తినడం వల్ల కలిగే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అందుకే చాలా మంది తరచూ డార్క్ చాక్లెట్స్ తింటుంటారు. డార్క్ చాక్లెట్లలో ఉండే కోక్ శరీరానికి చాలా ప్రయోజనాలు కలిగిస్తుంది. ముఖ్యంగా రక్తపోటును తగ్గించడంలో డార్క్ చాక్లెట్లు బాగా ఉపయోగపడతాయి. బ్లాక్ చాక్లెట్లో దీ, జు, ఖ% విటమిన్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. డార్క్ చాక్లెట్లు ఎండార్ఫిన్ విడుదలను ప్రోత్సహిస్తాయి. ఎండార్ఫిన్ ఒత్తడి వల్ల దుష్ప్రభావాలను తగ్గించి, ప్రశాంతతను, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. డార్క్ చాక్లెట్లలో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. డార్క్ చాక్లెట్లలో ఉండే ఫ్లేవనాయిడ్స్ మన శరీరానికి చాలా ముఖ్యం. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. హృదయ సంబంధ సమస్యలను తగ్గిస్తాయి. డార్క్ చాక్లెట్లు ఇన్సులెన్స్ రెసిస్టెన్స్‌ను తగ్గించి, మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. అయితే, బ్లాక్ చాక్లెట్స్ తినటం వల్ల కూడా అంతే ఆరోగ్యం అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బ్లాక్ చాక్లెట్ లో ప్రత్యేకమైన కెఫీన్ ఉంటుంది. ఇది ఎంతగానో శరీరానికి సహాయపడుతుంది. ప్రతిరోజు బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా సులభంగా తగ్గిపోతాయి. బ్లాక్ చాక్లెట్‌లో లభించే పొటాషియం గుండెకు కూడా ఎంతో మేలు చేస్తుంది. అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధులను రాకుండా రక్షిస్తుంది. ముఖ్యంగా శరీరంలోని కొలెస్ట్రాల్ పరిమాణాలు పెరగడం వల్ల ఎదురయ్యే సమస్యల నుంచి కూడా బ్లాక్ చాక్లెట్ రక్షిస్తుంది. బ్లాక్ చాక్లెట్ తింటే గుండె పనితీరు కూడా మెరుగుపడుతుందని కొంతమంది ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. కొంతమందిలో బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల నొప్పులు కూడా తొలగిపోతాయి. దీనివల్ల శరీరానికి ఎంతో హాయి లభిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు తప్పకుండా బ్లాక్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది.

# పచ్చి క్యారెట్ వర్సెస్ ఉడికించిన క్యారెట్..

# ఏది బెస్ట్? ఇది తెలిస్తే మీ అభిప్రాయం మార్చుకుంటారు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు ప్రతి ఇంట్లోనూ క్యారెట్‌లు నిత్యం వాడుకలో ఉండే ఒక కూరగాయ. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం అందించే క్యారెట్‌లను పచ్చిగా తింటే ఎక్కువ లాభమా, లేదా వండినవి తింటే ఎక్కువ ప్రయోజనమా అనే చర్చ తాజాగా మొదలైంది. జిమ్ ట్రైనర్ రాల్స్టన్ డిసౌజా చేసిన ఒక వైరల్ వీడియో ఈ సంభాషణకు తెర లేపింది. క్యారెట్‌లోని కీలక పోషకాలను శరీరం ఎలా గ్రహిస్తుంది? పచ్చివి, వండినవి రెండింటిలో ఏది ఉత్తమం? వంటి అంశాలపై ఇప్పుడు లోతుగా పరిశీలిద్దాం. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఇంట్లోనూ క్యారెట్‌లు ఒక ప్రధాన ఆహార పదార్థం. అవి రుచిని, పోషకాలను అందిస్తాయి. పచ్చిగా తిన్నా, వండినా అవి పోషకమైనవే. అయితే, క్యారెట్‌ల ఆరోగ్య ప్రయోజనాలను పూర్తిగా పొందడానికి వాటిని ఎలా తినాలి? పచ్చి క్యారెట్‌లు ఆరోగ్యకరమా, వండినవి ఆరోగ్యకరమా అనే అంశంపై జిమ్ ట్రైనర్ రాల్స్టన్ డిసౌజా విడుదల చేసిన కొత్త వీడియో ఒక ఆసక్తికరమైన చర్చను లేవనెత్తింది.

**పచ్చిదా.. వండినదా.. ఏది తినాలి?**

క్యారెట్‌లలో బీటా-కెరోటిన్ ఉంటుంది, ఇది శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. విటమిన్ ఎ కళ్ళకు, రోగనిరోధక వ్యవస్థకు, చర్మానికి ముఖ్యమైన పోషకం. అయితే, డిసౌజా గుర్తుచేసినట్లుగా, మీరు పచ్చి క్యారెట్‌లను తిన్నప్పుడు, మీ శరీరం కేవలం 3 నుండి 4 శాతం బీటా-కెరోటిన్‌ను మాత్రమే గ్రహిస్తుంది. అయితే, క్యారెట్‌లను వండటం వల్ల బీటా-కెరోటిన్ శోషణ దాదాపు 40 శాతం వరకు పెరుగుతుంది. అంటే, క్యారెట్‌లను ఆవిరి పట్టడం, ఉడికించడం లేదా పాన్-ఫ్రై చేయడం ద్వారా వాటిని మరింత ఆరోగ్యకరంగా మార్చవచ్చు. విటమిన్ ఎ కొవ్వులో కరిగేది కాబట్టి, అది శరీరానికి సులభంగా అందడానికి వండిన క్యారెట్‌లకు కొద్దిగా నెయ్యి లేదా నూనెను జోడించమని కూడా ఆయన సిఫార్సు చేస్తున్నారు.

**క్యారెట్ వివాదంపై నెటిజన్ల స్పందన**

ఈ చర్చ ఇప్పుడు సోషల్ మీడియాకు విస్తరించింది, చాలా మంది తమ అభిప్రాయాలను పచ్చి క్యారెట్‌లు లేదా వండిన క్యారెట్‌లను తినే ఉత్తమ పద్ధతిపై పోస్ట్ చేస్తున్నారు. కొందరు వినియోగదారులు పచ్చి క్యారెట్‌లను క్రంచీగా, రుచికరమైన స్నాక్‌గా ఇష్టపడుతున్నామని పేర్కొన్నారు. మరికొందరు క్లాసిక్ వంటకాలైన సబ్జీలు, ఖిచిడి వంటి వాటిలో వండిన క్యారెట్‌లను ప్రధానంగా ఉపయోగిస్తారని ఎత్తి చూపారు. ఒక వినియోగదారుడు అయితే, ఇది 'గాజర్ కా హల్వా'ను ఆస్వాదించడానికి మరో సాకు అని సరదాగా వ్యాఖ్యానించారు.

**పచ్చి క్యారెట్‌లు లేదా వండినవి ఏవి తినాలి?**

పచ్చివి, వండిన క్యారెట్‌లకు వాటికవే ప్రయోజనాలు ఉన్నాయి.



పచ్చి క్యారెట్‌లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది కడుపు నిండిన అనుభూతిని ఎక్కువసేపు కలిగిస్తుంది జీర్ణక్రియ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. దీనికి విరుద్ధంగా, క్యారెట్‌లను వండటం వల్ల పోషకాల శోషణ పెరగవచ్చు మరియు ఆహార విషయాన్ని తగ్గించవచ్చు. పోషకాహార నిపుణులు క్యారెట్‌లను ఆవిరి పట్టాలని లేదా సగం ఉడికించాలని, వాటి పోషక విలువలు అలాగే ఉండేలా అతిగా ఉడికించకూడదని సిఫార్సు చేస్తున్నారు. చివరికి, క్యారెట్‌లను తినడానికి ఉత్తమ పద్ధతి వ్యక్తిగత అభిరుచి పోషకాహార అవసరాలపై ఆధారపడి ఉంటుంది. మీరు వాటిని పచ్చిగా ఇష్టపడినా లేదా వండినవి ఇష్టపడినా, మీ ఆహారంలో క్యారెట్‌లను చేర్చడం మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఒక అద్భుతమైన పద్ధతి.

# పాస్తా వేడిగా కాదు.. ఫ్రిజ్‌లో ఉంచి 6-7 గంటల తర్వాత తిన్నారంటే..! నమ్మలేని లాభాలు





పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? మనకు తెలియదుగానీ.. కొన్ని ఆహారాలు శరీరంపై ప్రతికూల ప్రభావాలను చూపుతాయి. కానీ రోజువారీ జీవనంలో అన్నింటినీ కలిపేసి భోజనంలో వినియోగిస్తుంటాం. అందుకే ప్రతిరోజూ అల్పాహారం నుండి రాత్రి భోజనం వరకు ప్రతిదీ జాగ్రత్త తీసుకోవాలి. బెంగళూరు లాంటి నగరాల్లో అల్పాహారంగా పాస్తా తినడం సాధారణం. ఎందుకంటే ఉదయం జాబ్‌కి వెళ్లడం, పిల్లలను త్వరగా పాఠశాలకు పంపడం వంటి పనుల నుంచి టైమ్ సేవ్ చేయడానికి తక్షణ స్నాక్‌గా కూడా ఇది పని చేస్తుంది. పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? వంటి వివరాలు నిపుణుల మాటల్లో మీకోసం.. పాస్తాలోని గ్లైసెమిక్ కంటెంట్ డయాబెటిస్, బరువు పెరిగే ప్రమాదాన్ని పెంచుతుంది. కానీ మీరు దీనిని ఉడికించి, చల్లబడిన తర్వాత రిఫ్రిజిరేటర్‌లో ఉంచి ఆ తర్వాత తీసుకుంటే మాత్రం ఆరోగ్యంపై దీని ప్రభావం అంతగా ఉండదు. పాస్తాను ఉడికించి కనీసం 7-8 గంటలు చల్లబరచడం వల్ల అది చాలా ఆరోగ్యకరమైనదిగా మారుతుది. మొత్తం ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మంచిది. పాస్తాను కనీసం 7-8 గంటలు చల్లబరచడం ద్వారా, దానిలోని రెసిస్టెంట్ స్టార్ఛ్ జీర్ణం కావడం సులభం అవుతుంది. వంటకం మొత్తం కేలరీల సంఖ్యను 30-50% తగ్గిస్తుంది. ఇది ఫైబర్ కంటెంట్‌ను కూడా పెంచుతుంది. ఇది డయాబెటిస్‌తో బాధపడేవారికి, బరువు తగ్గడానికి మంచిదని నిపుణులు అంటున్నారు. ఇది చిన్న ప్రేగులలో పిండి పదార్థం చక్కెరగా విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. దీంతో ఇది నేరుగా పెద్ద ప్రేగులోకి కదులుతుంది. ఇది పేగులోని మంచి బ్యాక్టీరియాను షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ (%ాజఖీూ%) ఉత్పత్తి చేయడానికి మరింత ప్రేరేపిస్తుంది. ఇది మొత్తం ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఉడికించిన పాస్తాను చల్లబరిచి తీసుకోవడం వల్ల తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. దీని వలన ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు సులభంగా జీర్ణమవుతాయి. భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరిచి, బయోటిక్‌గా పనిచేస్తుంది. అంతేకాకుండా ఇది ఊబకాయం, జీవక్రియ సిండ్రోమ్, గట్ ఆరోగ్యాన్ని నివారించడంలోనూ సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

# ఆపిల్ యూజర్లకు గుడ్‌న్యూస్.. నేడే ఫోన్స్ 17 సిరీస్ లాంచ్..!



ఆపిల్ ఐఫోన్స్ ప్రియులకు గుడ్‌న్యూస్. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆపిల్ ఈవెంట్ నేడు జరుగబోతున్నది. కాలిఫోర్నియాలోని స్టీవ్ జాబ్స్ థియేటర్‌లో నేడు 'ఆవ్ డ్రాపింగ్' పేరుతో ఈవెంట్‌ను నిర్వహించబోతున్నది. ఆపిల్ ఐఫోన్స్ ప్రియులకు గుడ్‌న్యూస్. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆపిల్ ఈవెంట్ నేడు జరుగబోతున్నది. కాలిఫోర్నియాలోని స్టీవ్ జాబ్స్ థియేటర్‌లో నేడు 'ఆవ్ డ్రాపింగ్' పేరుతో ఈవెంట్‌ను నిర్వహించబోతున్నది. స్థానిక కాలమానం ప్రకారం.. మంగళవారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగనుండగా.. భారత కాలమానం ప్రకారం రాత్రి 10.30 గంటలకు జరుగనున్నది. ఈ ఈవెంట్‌ను ఆపిల్ వెబ్‌సైట్, యూట్యూబ్ ఛానల్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది. ఈ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐఫోన్ 17 సిరీస్‌నుఆవిష్కరించబో తున్నది. అయితే, ఈ సారి డిజైన్‌లో భారీ మార్పులు ఉండనున్నట్లు పలు నివేదికలు వెల్లడించాయి. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్నది. ఈవెంట్ ఆపిల్ ఐఫోన్ నాలుగు కొత్త మోడల్స్‌ను లాంచ్ చేయనున్నది. ఇందులో ఐఫోన్ 17, ఐఫోన్ 17 ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ ఉన్నాయి. ఇందులో ఐఫోన్ 17 ఎయిర్ ప్రత్యేకంగా నిలువనున్నది. 5.5 మిల్లీమీటర్ల మందంతో ఐఫోన్స్‌లో ఇదే అత్యంత సన్నపాటి ఫోన్‌గా నిలువనున్నది. 6.6 అంగుళాల డిస్‌ప్లే, ప్రో మోషన్ టెక్నాలజీ, శక్తివంతమైన ఏ19 ప్రాసెసర్‌తో పాటు ఆపిల్ సొంతంగా తయారుచేసిన వై-ఫై చిప్‌పై పని చేయనున్నది. అయితే, ఇందులో ఫిజికల్ సిమ్ స్లాట్ మాత్రం ఉండదు.కేవలం ఈ-సిమ్ మాత్రమే పని చేయనుందని టాక్. ఈ ఫోన్ ధర సుమారు 900 డాలర్లుగా ఉండవచ్చని పలు నివేదికలు తెలిపాయి. ఇక ఐఫోన్ 17 బేస్ మోడల్‌లో సరికొత్తగా 120%ఎ౬% ప్రో మోషన్ టెక్నాలజీతో ఏ19 ప్రాసెసర్‌తో పాటు 48మెగా పిక్సల్ మెయిన్ కెమెరాతో వస్తుంది. ఈ మోడల్ కనీస ధర 800 డాలర్లు అంటే భారతీయ కరెన్సీలో రూ.70వేలకుపైగా ఉండొచ్చని సమాచారం. ఇదిలా ఉండగా.. ఈ సారి ప్రో మోడల్స్‌ను పూర్తిగా మార్చేసినట్లు సమాచారం.రియర్‌లో సెటప్‌ను అడ్డంగా మార్చేనట్టుగా తెలుస్తున్నది. టైటానియం బాడీకి బదులుగా అల్యూమినియం బాడీతో రానున్నట్లు సమాచారం. ఐ19 ప్రో ప్రాసెసర్, 48%వీ% టెలిఫొటో లెన్స్‌తో పాటు ఫ్రంట్, రియర్‌లో ఒకేసారి వీడియో రికార్డ్ చేసే వీలు కూడా కల్పించనున్నట్లు తెలుస్తున్నది. ప్రో మోడల్‌లో 6.3 అంగుళాలు, ప్రో మ్యాక్స్ 6.9 అంగుళాల డిస్‌ప్లేతో రానున్నది. ఆయా మోడల్స్ ధరలు వెయ్యి డాలర్లకుపైగా ఉండనున్నట్లు తెలుస్తున్నది. అలాగే, ఐఫోన్ 17 సిరీస్‌తో పాటు ఆపిల్ ఎయిర్‌పాడ్ ప్రో3, ఆపిల్ వాచ్ అల్ట్రా 3 సిరీస్‌తో పాటు ఆపిల్ వాచ్ ఎస్ఈ మోడల్‌ను ఆవిష్కరించనున్నది.

# 20 లక్షలు తగ్గనున్న లెక్సస్ కారు వాహనాలపై జీఎస్టీని



తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా మరో అరడజన్ వాహన సంస్థలు తమ వాహన ధరలను తగ్గిస్తున్నట్టు ప్రకటించాయి. వాహనాలపై జీఎస్టీని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా మరో అరడజన్ వాహన సంస్థలు తమ వాహన ధరలను తగ్గిస్తున్నట్టు ప్రకటించాయి. వీటిలో కియా ఇండియా, జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్, ఆడీ, నిస్సాన్, లెక్సస్, టీవీఎస్‌లు ఉన్నాయి.కియా, ఎంజీ మోటర్, ఆడీ ధరలు వెంటనే అమలులోకి రాగా, కానీ నిస్సాన్, లెక్సస్ వాహన ధరలు మాత్రం ఈ నెల 22 నుంచి అమలులోకి రానున్నాయి. టీవీఎస్ మోటర్ వాహన ధరలను తగ్గించేదానిపై కసరత్తు చేస్తున్నది.కియా ఆయా మాడళ్లను బట్టి రూ.48,513 నుంచి రూ.4,48,542 వరకు తగ్గించింది.జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్ మాడళ్ల ధరలను రూ.54 వేల నుంచి రూ.3.04 లక్షల వరకు దించింది.ఆడీ ఇండియా తమ వాహన ధరలను రూ.2.6 లక్షల నుంచి రూ.7.8 లక్షల వరకు కోత విధించింది.నిస్సాన్ మోటర్ కాంప్యాక్ట్ ఎస్‌యూవీ మాగ్నైట్ మాడల్ ధరను లక్ష రూపాయల వరకు దించింది. ఈ రేటు 22 నుంచి అమలులోకి రానున్నాయి.లెక్సస్ ఇండియా కూడా తన లగ్జరీ కార్ల ధరలను రూ.1.47 లక్షల నుంచి రూ.20.8 లక్షల వరకు తగ్గించింది. ఈ రేట్లు 22 నుంచి అమలులోకి రానున్నాయని ఒక ప్రకటనలో వెల్లడించింది

# ఇక విమాన చార్జీలకు రెక్కలు.. ఈ నెల 22 నుంచి పెరగనున్న టికెట్ ధరలు

**ప్రయాణికులపై 50% అదనపు భారం**

**ఎకానమీ మినహా మిగతా తరగతులపై**

**మరింత జీఎస్టీ**

**12 శాతం నుంచి 18 శాతానికి**

**చేరుతున్న పన్ను రేటు**




విమాన చార్జీలు భారీగా పెరగనున్నాయి. టికెట్ ధరపై ఒక్కసారిగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారం 50 శాతం పెరగబోతున్నది మరి. ఈ నెల 22 నుంచి ఎకానమీ మినహా మిగతా తరగతుల విమాన టికెట్లపై జీఎస్టీ 18 శాతం పడబోతున్నది. విమాన చార్జీలు భారీగా పెరగనున్నాయి. టికెట్ ధరపై ఒక్కసారిగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారం 50 శాతం పెరగబోతున్నది మరి. ఈ నెల 22 నుంచి ఎకానమీ మినహా మిగతా తరగతుల విమాన టికెట్లపై జీఎస్టీ 18 శాతం పడబోతున్నది. ప్రస్తుతం ఇది 12 శాతంగానే ఉండటం గమనార్హం. దీంతో ఇక ప్రీమియం ఎకానమీ, బిజినెస్ క్లాస్ ప్రయాణికులు 6 శాతం పన్నును అదనంగా చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడబోతున్నాయి.ఈ నెల 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో 4 స్లాబుల పన్ను విధానం స్థానంలో 2 స్లాబులనే సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. 12, 28 శాతం స్లాబులను తొలగించి.. 5, 18 శాతం స్లాబులనే కొనసాగించాలని తీర్మానించినట్టు సమావేశం అనంతరం జీఎస్టీ కౌన్సిల్ చైర్‌పర్సన్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.అలాగేఆరోగ్యానికి హానిక ౕమైనవి, లగ్జరీ వస్తూత్పత్తులు, సేవలపై గరిష్ఠంగా40శాతంపన్నును నిర్ణయి చినట్టు చెప్పారు. ఆయా వస్తూత్పత్తులు, సేవలపై కొత్త స్లాబుల ప్రకారం మారిన రేట్లు ఈ నెల 22 నుంచిఅమల్లోకివస్తాయని ప్రకటి చారు.ఇదీసంగతి..ఉదాహరణ కు.ఈ నెల24న ప్రయా ణించేందుకు, ఈ నెల 4నే మీరు ఓ బిజినెస్ క్లాస్ విమాన సీటును బుక్ చేసుకున్నారు. అప్పుడు మీ టికెట్ ధరపై 12 శాతం జీఎస్టీనే చెల్లించారు. అయితే ఇదే టికెట్‌ను ఈ నెల 23న బుక్ చేసుకుంటే టికెట్ ధరపై 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి వస్తుంది. చార్టర్డ్ అకౌంటెంట్లు దీప్ కొరాడియా, మానస్ చుగ్, అంకిత్ జోషి మాట్లాడుతూ.. 'జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం పన్ను రేట్లు మారక ముందు ఇన్వాయిస్, పేమెంట్ జరిగితే.. ఆ పన్ను రేట్లు మారిన తర్వాత సదరుసేవలు పొందినా పాత ధరలే వర్తిస్తాయి' అంటున్నారు.క్యాన్సిల్ చేసుకుంటే..జీఎస్టీ రేట్లు మారకముందు టికెట్ బుక్ చేసుకుని, రేట్లు పెరిగిన తర్వాత ఒకవేళ ఆ టికెట్‌ను క్యాన్సిల్ చేసుకుంటే సదరు విమానయాన సంస్థ అప్పుడు చెల్లించిన ధర (12 శాతం జీఎస్టీ)నే రిఫండ్ చేస్తుంది. మారిన 18 శాతం రేటుతో చెల్లించదని చార్టర్డ్ అకౌంటెంట్ దీప్ కొరాడియా తెలిపారు. అయితే ఆ విమానయాన సంస్థ అనుసరించే క్యాన్సిలేషన్ చార్జీలు వర్తించే వీలున్నది. అంతేగానీ క్యాన్సిల్ చేసుకున్న టికెట్‌పై గతంలో వసూలు చేసిన జీఎస్టీని తిరిగి రిఫండ్ చేయవద్దని జీఎస్టీ చట్టంలో లేదని కొరాడియా చెప్పారు. కాబట్టి ఏదైనా కారణం చేత టిక్కెట్‌ను క్యాన్సిల్ చేసుకుంటే.. చెల్లించిన జీఎస్టీ సహా ఆ టిక్కెట్ ధరను విమానయాన కంపెనీ తప్పక ఇచ్చి తీరుతుందన్నారు.విమానయాన రంగానికి దెబ్బజీఎస్టీ పెరుగుదల విమానయాన రంగానికి పెద్ద దెబ్బేనని పరిశ్రమ వర్గాలు, నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కరోనాతో తీవ్రంగా నష్టపోయిన ఏవియేషన్ ఇండస్ట్రీ.. గత కొంతకాలం నుంచే తిరిగి కోలుకుంటున్నదని వారంతా గుర్తుచేస్తున్నారు. అయితే జీఎస్టీ పెంపుతో టిక్కెట్ ధరలు పెరుగుతాయని దీంతో ప్రయాణీకుల సంఖ్య పడిపోవచ్చన్న ఆందోళనల్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ప్రయాణీకులపై ఆ భారం పడకుండా చూస్తే.. కంపెనీలకు నష్టమని పేర్కొంటున్నారు. ఏదైనా ఈ నిర్ణయం విమానయాన రంగం వృద్ధికి ఇబ్బందేనని చెప్తున్నారు. ఇక ఇప్పటికే పలు అంతర్జాతీయ సంస్థలూ జీఎస్టీ పెంపును విమర్శించిన విషయం తెలిసిందే.

# ఐటీఆర్ గడువు పొడిగించండి ఆదాయ పన్ను రిటర్ను




(ఐటీఆర్)ల దాఖలుకున్న గడువు వచ్చే వారం ముగియనున్న క్రమంలో దాన్ని పొడిగించాలన్న డిమాండ్లు అంతటా పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి.ఆదాయ పన్ను రిటర్ను (ఐటీఆర్)ల దాఖలుకున్న గడువు వచ్చే వారం ముగియనున్న క్రమంలో దాన్ని పొడిగించాలన్న డిమాండ్లు అంతటా పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను ఐటీఆర్ దాఖలుకున్న గడువు ఈ నెల (సెప్టెంబర్) 15తో ముగుస్తున్నది. అయితే సాంకేతిక, డాటా సరిపోలని సమస్యలు రిటర్న్ దాఖలుదారులను వేధిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే గడువును పొడిగించాలని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ)ను వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులతోపాటు వాణిజ్య, ప్రొఫెషనల్ సంఘాలు కోరుతున్నాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్తున్నారు. చివరకు ఐటీ శాఖ పనితీరు, ఏర్పాట్లపై సొంత పార్టీ నేతల నుంచీ మోదీ సర్కారుకు సెగ తగులుతుండటం గమనార్హం.కాగా, ఈ నెల 7 నాటికి కేవలం 4.89 కోట్ల ఐటీఆర్‌లే దాఖలైనట్టు ఆదాయ పన్ను శాఖ పోర్టల్ గణాంకాలు చెప్తున్నాయి. నిజానికి 13.35 కోట్ల మంది వ్యక్తిగత రిజిస్టర్డ్ యూజర్లున్నారు. ఇక వెరిఫై జరిగిన రిటర్నులు 4.63 కోట్లుగానే ఉన్నాయి. వీటిలో 3.35 కోట్ల రిటర్నుల ప్రాసెస్ మాత్రమే జరిగినట్టు అధికారిక లెక్కల్ని చూస్తే అర్థమవుతున్నది. ఇప్పటికే బాంబే చార్టర్డ్ అకౌంటెంట్స్ సొసైటీ.. ఈ సమస్యలపై సీబీడీటీకి లేఖ రాసింది. ఐటీఆర్ దాఖలుకున్న గడువును పొడిగించాలని డిమాండ్ చేసింది.యాన్యువల్ ఇన్ఫర్మేషన్ స్టేట్‌మెంట్ (ఏఐఎస్), ట్యాక్స్‌పేయర్ ఇన్ఫర్మేషన్ సమ్మరీ (టీఐఎస్), ఫామ్ 26ఏఎస్‌లో డాటా మిస్‌మ్యాచ్‌లుంటున్నాయని చార్టర్డ్ అకౌంటెంట్లు, ట్యాక్స్ అడ్వకేట్స్, కన్సల్టెంట్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు

# వెజ్, నాన్‌వెజ్ థాలీ ధరలు తగ్గినయ్..! క్రిసిల్ రోటీ రైస్ నివేదిక ఏం చెప్పిందంటే..?



వెజ్, నాన్ వెజ్ థాలీ ధరల్లో ఘననీయమైన తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది ఆగస్టు మాసంలో వెజ్ థాలీ ధరల్లో 7 శాతం, నాన్ వెజ్ థాలీ ధరల్లో 8శాతం తగ్గిందని క్రిసిల్ ఇంటెలిజెన్స్ తాజా రోటీ రైస్ నివేదిక వెల్లడించింది. వెజ్, నాన్ వెజ్ థాలీ ధరల్లో ఘననీయమైన తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది ఆగస్టు మాసంలో వెజ్ థాలీ ధరల్లో 7 శాతం, నాన్ వెజ్ థాలీ ధరల్లో 8శాతం తగ్గిందని క్రిసిల్ ఇంటెలిజెన్స్ తాజా రోటీ రైస్ నివేదిక వెల్లడించింది. ఉల్లిపాయ,ఉంగాళాదుంప, పప్పుధాన్యాల ధరలు గణనీయంగా తగ్గడం వల్ల శాఖాహార థాలీ ధరలు తగ్గుముఖం పట్టినట్లుగా నివేదిక పేర్కొంది.బంగాళాదుంపలు 31శాతం, ఉల్లిపాయల ధరలు వరుసగా 37శాతం తగ్గాయి. బంగాళాదుంప ఉత్పత్తి సవాళ్లను ప్రస్తావిస్తూ.. ఏడాది కిందట బంగాళదుంప ఉత్పత్తి 5 నుంచి 7 శాతం తగ్గాయని.. ఫలితంగా ధర పెరిగిందని నివేదిక వెల్లడించింది. ఈ సంవత్సరం ఉత్పత్తి 3 నుంచి 5శాతం పెరుగుతుందని అంచనా. నివేదిక ప్రకారం.. ఈ సంవత్సరం ఉల్లిపాయల వార్షిక ఉత్పత్తిలో 18-20శాతం పెరగడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి.పప్పుధాన్యాల ధరలు సంవత్సరానికి 14శాతం తగ్గాయి. గత సంవత్సరంతో పోలిస్తే అధిక ఉత్పత్తి, పెరిగిన స్టాక్ లెవల్స్ కారణంగా ఇది సాధ్యమైందని నివేదిక వెల్లడించింది. పండుగ సీజన్ ప్రారంభంలో డిమాండ్ పెరగడంతో కూరగాయల నూనె ధరలు గత సంవత్సరంతో పోలిస్తే 24శాతం పెరిగాయి. అయితే, ఎల్పీజీ సిలిండర్ ధరలు గత సంవత్సరంతో పోలిస్తే 6శాతం పెరిగాయి. ఈ క్రమంలో వెజ్ థాలీ ధరల్లో తగ్గుదల పరిమితంగా ఉందని క్రిసిల్ పేర్కొంది. ఇక మాంసాహార థాలీ ధర తగ్గడానికి కారణం బ్రాయిలర్ చికెన్ ధరలు గత సంవత్సరంతో పోలిస్తే 10శాతం తగ్గమే కారణమని చెప్పింది. నాన్‌వెజ్ థాలీ ధరలో వాటి ధరే 50శాతం వాటా కలిగి ఉందని.. కూరగాయల, పప్పుధాన్యాల ధరలు తగ్గడం కూడా కారణమని నివేదిక తెలిపింది.అయితే, నెలవారీ ప్రాతిపదికన ఆగస్టులో శాఖాహారం, మాంసాహార థాలీ ధరలు వరుసగా 4శాతం, 2శాతం పెరిగాయి. శ్రావణ మాసం ముగింపు తర్వాత డిమాండ్ పెరిగినప్పటికీ.. బ్రాయిలర్స్ సరఫరా ఎక్కువగా ఉండడంతో థాలీ ధరల పెరుగుదల పరిమితంగా ఉందని నివేదిక పేర్కొంది. ఇది నెలవారీ ప్రాతిపదికన ధరల్లో స్థిరత్వం ఉందని చెప్పింది. వినియోగదారుల ధరల సూచిక (%జూ×%).. భారతదేశ రిటైల్ ద్రవ్యోల్బణం జూలై 2025లో వార్షిక ప్రాతిపదికన 1.55 శాతానికి తగ్గింది. జూన్ 2017 తర్వాత అత్యల్ప స్థాయికి చేరడం ఇదే తొలిసారి. కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్ (%జఫీ×%) ఆధారంగా ఆహార ద్రవ్యోల్బణం.. జూన్‌లో 1.01 శాతంతో పోలిస్తే జూలైలో -1.76 శాతానికి తగ్గింది. జనవరి 2019 తర్వాత ఇది అత్యల్ప స్థాయి ఆహార ద్రవ్యోల్బణం. పప్పుధాన్యాలు, ఉత్పత్తులు, కూరగాయలు, తృణధాన్యాలు, గుడ్లు, చక్కెర, స్వీట్లు.. అలాగే రవాణా, కమ్యూనికేషన్ సేవల ధరలలో విస్తృత స్థాయిలో తగ్గుదల కారణంగా ధరలు తగ్గాయి. ఆగస్టు నెలకు రిటైల్ ద్రవ్యోల్బణ డేటా శుక్రవారం విడుదల కానుంది

# బైబ్యాక్‌పై 11న ఇన్ఫీ నిర్ణయం దేశీయ రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ




ఇన్ఫోసిస్..బైబ్యాక్ ప్రతిపాదనపై ఈ నెల 11న బోర్డు సమావేశమై తుది నిర్ణయం తీసుకోనున్నది. దేశీయ రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్..బైబ్యాక్ ప్రతిపాదనపై ఈ నెల 11న బోర్డు సమావేశమై తుది నిర్ణయం తీసుకోనున్నది.మార్కెట్ నియంత్రణ మండలి సెబీ 2018 నిబంధనలకు లోబడి బైబ్యాక్ ప్రతిపాదనపై ఈ నెల 11న బోర్డు సమావేశమై నిర్ణయం తీసుకోనున్నట్టు బీఎస్ఈకి సంస్థ సమాచారం అందించింది. 2022లో సంస్థ రూ.9,300 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తిరిగి కొనుగోలు చేసింది

# పేరు మార్చుకున్న ఓయో కంపెనీ.. ఐపీవో ముంగిట కీలక నిర్ణయం!




ఓయో కంపెనీ కీలక నిర్ణయం తీసుకుంది. తమ మాతృ సంస్థ ఒరావెల్ స్టేస్ పేరును ప్రిజంగా మార్చుకుంది. కార్పొరేట్ గుర్తింపులో భాగంగా తమ కంపెనీ పేరును ప్రిజం లైఫ్ గా మార్చామని బోర్డు చైర్మన్, వ్యవస్థాపకుడు రితేశ్ అగర్వాల్ ప్రకటించారు. %హూ% ఎ ఓయో కంపెనీ కీలక నిర్ణయం తీసుకుంది. తమ మాతృ సంస్థ ఒరావెల్ స్టేస్ పేరును ప్రిజంగా మార్చుకుంది. కార్పొరేట్ గుర్తింపులో భాగంగా తమ కంపెనీ పేరును ప్రిజం లైఫ్ ( సంక్షిప్తంగా ప్రిజం)గా మార్చామని ఓయో షేర్ హోల్డర్లకు రాసిన లేఖలో బోర్డు చైర్మన్, వ్యవస్థాపకుడు రితేశ్ అగర్వాల్ ప్రకటించారు. కాగా, ఓయో పేరు మాత్రం బ్రాండ్‌గా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఐపీవోకు వెళ్లడానికి ముందు ఓయో మాతృసంస్థ తమ పేరును మార్చుకోవడం గమనార్హం.తమ ప్లాట్‌ఫామ్‌కు సంబంధించిన వివిధ బ్రాండ్లను ఏకతాటిపైకి తీసుకురావడంలో ప్రిజం ఒక గొడుగులా పనిచేస్తుందని రితేశ్ అగర్వాల్ ఆ లేఖలో పేర్కొన్నారు. మేం సమర్థంగా పనిచేయడానికి, మేం ఎవరో స్పష్టంగా తెలియజేయడానికి ఇది సహాయపడుతుందని తెలిపారు. తమ విభిన్న బ్రాండ్లను ప్రిజం కలుపుతుందని ఆయన వివరించారు. కాగా, ఓయో గ్రూప్ పోర్ట్‌ఫోలియోలో ఓయో, మోటెల్ 6, టౌన్‌హౌస్, సండే, పాలెట్ వంటి బ్రాండ్లు ఉన్నాయి. వెకేషన్ హోమ్స్ విభాగంలో బెల్విల్లా, డాన్ సెంటర్, చెక్ మైగెస్ట్, స్టూడియో ప్రెస్టీజ్ వంటి వివిధ బ్రాండ్లు ఉన్నాయి. ఎక్స్‌టెండెడ్ స్టే విభాగంలో స్టూడియో 6ను నిర్వహిస్తోంది. అమెరికాలో జీ6 హాస్పిటాలిటీ నుంచి కొనుగోలు చేసింది. ఇవన్నీ కూడా ఇప్పుడు ప్రిజం గ్రూప్ కింద పనిచేయనున్నాయి.ప్రిజం పేరునే ఎందుకు పెట్టారు?ఐపీవోకు వెళ్లడానికి ముందు ఓయో మాతృసంస్థ ఒరావెల్ స్టేస్ పేరును మార్చాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు కొత్త పేరును సూచించాలని ప్రపంచవ్యాప్తంగా ఒక పోటీని పెట్టింది. ఇందులో ఆరు వేలకుపైగా సూచనలు వచ్చాయి. వాటి మేరకు ప్రిజం పేరును ఎంపిక చేశారు. ఇక ఓయో కంపెనీని రితేశ్ అగర్వాల్ 2012లో స్థాపించారు. ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 35 దేశాల్లో 100 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలందిస్తోంది

# ఐపీవోకి ఎల్‌జీ!

కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజాల్లో ఒకటైన ఎల్‌జీ అనుబంధ సంస్థయైన ఎల్‌జీ ఇండియా స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీ అనుమతినిచ్చింది కూడా. ఈ ఐపీవో ద్వారా గరిష్ఠంగా రూ.15 వేల కోట్ల నిధులను సమీకరించాలనుకుంటున్నది. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజాల్లో ఒకటైన ఎల్‌జీ అనుబంధ సంస్థయైన ఎల్‌జీ ఇండియా స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీ అనుమతినిచ్చింది కూడా. ఈ ఐపీవో ద్వారా గరిష్ఠంగా రూ.15 వేల కోట్ల నిధులను సమీకరించాలనుకుంటున్నది. దీంతో ఈ ఏడాది వచ్చిన ఐపీవోల్లో ఇదే అతిపెద్దది మార్కెట్లో లిస్ట్ అయిన రెండో అతిపెద్ద కొరియా కంపెనీగా ఎల్‌జీ నిలువనున్నది. మరోవైపు, ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటి వరకు 30 సంస్థలు ఐపీవోకి రాగా, మొత్తంగా రూ.60 వేల కోట్ల నిధులను సమీకరించాయి. ఇప్పటి వరకు వచ్చిన అతిపెద్ద ఐపీవోల్లో హెచ్‌డీఈ ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ.12,500 కోట్ల నిధులను సేకరించింది. దీంతోపాటు వచ్చేకొన్ని నెలల్లో టాటా క్యాపిటల్ రూ.17,200 కోట్ల నిధులు సమీకరించనుండగా, గ్రోవ్, మీషో, ఫోన్‌పే, బోట్, వీవర్క్ ఇండియా, లెన్స్‌కార్ట్, షాడోఫాక్స్, ఫిజిక్స్ వాలా ఉన్నాయి



## రానాతో కలిసి నటించానన్న శివకార్తికేయన్.. ఇంతకీ ఏ సినిమానో తెలుసా..?

ఇటీవలే ఏఆర్ మురుగదాస్ డైరెక్షన్‌లో తెరకెక్కిన మదరాసి సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు శివకార్తికేయన్ ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కేవలం రెండు రోజుల్లోనే రూ.50 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. కాగా ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మరో క్రేజీ ప్రాజెక్ట్ (25వ చిత్రం) 'పరాశక్తి' ఆకాశం నీ హద్దురా ఫేం డైరెక్టర్ సుధా కొంగర డైరెక్ట్ చేస్తున్నారు. పొలిటికల్ పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న పరాశక్తిలో బాహుబలి యాక్టర్ రానా కీలక పాత్రలోనటిస్తున్నాడని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే దీనిపై మూవీ లవర్స్‌లో నెలకొన్న డైలామాకు చెక్ పెట్టాడు శివకార్తికేయన్. సైమా అవార్డ్స్ ఈవెంట్‌లో డాన్ యాక్టర్ స్టన్నింగ్ వార్తను షేర్ చేశాడు. తాను రానా దగ్గుబాటితో కలిసి నటించానన్నాడు శివకార్తికేయన్. అయితే ఆ ప్రాజెక్ట్ ఏంటో చెప్పకపోయినప్పటికీ.. పరాశక్తి అని హింట్ ఇచ్చేశాడు. రానా పొల్లాచ్చి షూటింగ్‌లో శ్రీలీలతో కలిసి జాయిన్ అయ్యాడని సమాచారం. ఈ మూవీలో రానాతోపాటు అథర్వ, రవి మోహన్, బాసిల్ జోసెఫ్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీ 2026లో ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు రానా మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ మిరాయిలో కూడా కనిపించనున్నట్టు వార్తలు వస్తుండగా.. త్వరలోనే దీనిపై క్లారిటీ రానుంది.



## రామ్ పోతినేని ఆంధ్ర కింగ్ తాలూకా.. పప్పీ షేమ్ సాంగ్ రిలీజ్

టాలీవుడ్ హీరో రామ్ పోతినేని నటిస్తోన్న లేటేస్ట్ మూవీ 'ఆంధ్ర కింగ్ తాలూకా' ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే.. రామ్‌కు జంటగా నటిస్తోంది. ఈ మూవీకి మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేమ్ పి. మహేశ్‌బాబు దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం నవంబరు 28న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ మూవీ నుంచి క్రేజీ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ చిత్రంలోని పప్పీ షేమ్ అనే పాటను విడుదల చేశారు. అయితే ఈ సాంగ్‌ను రామ్‌నే ఆలపించడం విశేషం. ఆ పాటకు భాస్కరభట్ల లిరిక్స్ అందించహా.. వివేక్, మెర్విన్ కంపోజ్ చేశారు. కాగా.. ఈ సినిమాలో ఉపేంద్ర, రావు రమేశ్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషించారు.

## మళ్లీ అదే స్టోరీ... ఇక్కడ ఫ్లాప్ అక్కడ హిట్

ఒకప్పుడు తమిళ సినిమాల క్వాలిటీనే వేరుగా ఉండేది. మార్కెట్ పరంగా రేంజ్ తక్కువ కావచ్చు కానీ.. కంటెంట్ క్వాలిటీ మాత్రం ఇండియాలో ఏ ఇండస్ట్రీకి తీసిపోని స్థాయిలో అక్కడి సినిమాలుండేవి. అక్కడ అనేక ప్రయోగాలు జరిగేవి. కమర్షియల్ సినిమాల్లోనూ వైవిధ్యం చూపించేవాళ్లు. రొటీన్ సినిమాలను పెద్దగా పట్టించుకునే వాళ్లు కాదు. కానీ గత దశాబ్ద కాలంలో మొత్తం మారిపోయింది. తమిళ సినిమాల క్వాలిటీ బాగా పడిపోయింది. ఒకప్పుడు అద్భుతమైన సినిమాలు అందించిన శంకర్, మణిరత్నం, మురుగదాస్ లాంటి దర్శకుల నుంచి పేలవమైన సినిమాలు వస్తున్నాయి.మురుగదాస్ సంగతే తీసుకుంటే.. 'స్పైడర్' దగ్గర్నుంచి ఆయన వరుసగా డిజాస్టర్లు డెలివర్ చేస్తున్నాడు. ఈ ఏడాది బాలీవుడ్లో ఆల్రెడీ 'సికందర్' సినిమాతో షాక్ తిన్నాడు మురుగదాస్. తమిళంలో తీసిన 'మదరాసి'తో ఆయన పుంజుకుంటాడేమో అని అభిమానులు ఆశించారు. ఐతే ఈ సినిమాకు కూడా డివైడ్ టాక్ తప్పలేదు. మురుగదాస్ గత చిత్రాలతో పోలిస్తే కొంచెం బెటర్ అనే టాక్ వచ్చింది తప్ప.. ఓవరాల్‌గా ఇది మెప్పించే సినిమా అయితే కాదు. విపరీతమైన సాగతీత.. యాక్షన్ ఎపిసోడ్లు తప్ప విషయం లేని బోరింగ్ సెకండాఫ్ సినిమాకు పెద్ద మైనస్ అయింది. తెలుగులో ఈ సినిమాకు ఆరంభం నుంచి ఆశించిన వసూళ్లు లేవు. రెండో రోజు సినిమా మరింత వీక్ అయింది. ఇక్కడ 'మదరాసి' ఫ్లాప్ అని తేలిపోయింది. కానీ తమిళంలో మాత్రం 'మదరాసి' వీకెండ్లో బాగా ఆడుతోంది. శుక్ర, శనివారాల్లో ఈ చిత్రం తమిళంలో మంచి ఆక్యుపెన్సీలతో నడిచింది. ఆదివారం కూడా చెన్నై సహా మేజర్ సిటీస్‌లో 'మదరాసి' స్ట్రాంగ్‌గానే కనిపిస్తోంది.





## 'కొంచెం కూడా సెన్స్ లేదు మీకు.. రాస్కెల్స్'.. మంచు లక్ష్మీ ఫైర్ !

టాలీవుడ్ నటి మంచు లక్ష్మి దాదాపు ఐదేళ్ల తర్వాత వెండితెరపై కనిపించనుంది. ప్రస్తుతం ఆమె దక్ష (ది డెడ్లీ కాన్సిఫరిసీ) అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవలే ఈ చిత్రం టీజర్ విడుదల చేయగా.. ఆడియన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీని తన సొంత బ్యానర్ లక్ష్మి ప్రసన్న పిక్చర్స్‌లో తెరకెక్కించారు. ఈ సినిమాకు మోహన్ బాబు, లక్ష్మీ ప్రసన్న నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీకి వంశీకృష్ణ మల్ల దర్శకత్వం వహించారు. ఈ సినిమా సెప్టెంబర్ 19న థియేటర్లలో విడుదల కానుంది. అయితే ఇటీవల దుబాయ్‌లో జరిగిన సైమా అవార్డ్స్-2025 వేడులకు హాజరైంది. మంచు లక్ష్మీకి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. అక్కడే మంచు లక్ష్మీ వేదిక వద్దకు వెళ్తుండగా ఆమెతో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఎగబడ్డారు. అదే సమయంలో ఓ అభిమాని అసభ్యకరంగా కామెంట్ చేయడంతో మంచు లక్ష్మీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ధైర్యం ఉంటే నా ముందుకు వచ్చి మాట్లాడరా? మీకసలు సెన్స్ లేదు రాస్కెల్స్.. అంటూ మండిపడింది. ఈ వీడియో నెట్టింట వైరల్ కావడంతో నెటిజన్స్ సైతం కామెంట్ చేస్తున్నారు. ఆ తర్వాత చాలామంది అభిమానులతో సెల్ఫీలకు పోజులిచ్చింది మంచు లక్ష్మీ. కాగా.. మంచు లక్ష్మీ నటించిన యాక్షన్ అండ్ క్రైమ్ థ్రిల్లర్‌లో సముద్రఖని, మలయాళ నటుడు సిద్దిక్, చైత్ర శుక్ల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మోహన్ బాబు కూడా ఒక ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా మంచు లక్ష్మీ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. లక్ష్మి ప్రసన్న పిక్చర్స్ నుంచి పదేళ్ల తర్వాత దక్ష రూపంలో మరో చిత్రం విడుదల కానుంది. 2015లో మామ మంచు అల్లుడు కంచు మూవీ ఆ బ్యానర్ నుంచి చివరిగా విడుదలైంది.



## జాన్వీ కపూర్ చాలా గ్రేట్.. అనీల్ కపూర్ కామెంట్స్ వైరల్

బాలీవుడ్ బ్యూటీ, అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో బిజీగా ఉంటూనే, సౌత్ సినిమాల్లోనూ తన మార్క్ క్రియేట్ చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ఎన్టీఆర్‌తో నటించిన "దేవర" చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న జాన్వీ, త్వరలోనే రామ్ చరణ్ సరసన "పెద్ది" సినిమాతో పలకరించబోతుంది. ఈ సినిమాపై జాన్వీ చాలా హోప్స్ పెట్టుకుంది. ఈ సినిమాని బుచ్చిబాబు ప్రత్యేక శ్రద్ధతో తెరకెక్కిస్తుండగా, ఇందులో జాన్వీ పాత్ర కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉండనుందని అంటున్నారు. అయితే తాజాగా జాన్వీ గురించి బాలీవుడ్ ప్రముఖ నటుడు, ఆమె బాబాయ్ అయిన అనిల్ కపూర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో వైరల్‌గా మారాయి. సాధారణంగా స్టార్ హీరోయిన్ షూటింగ్‌కి వస్తే, రెమ్యూనరేషన్ కాకుండా, ఆమె ట్రావెలింగ్, హోటల్, ఫుడ్ ఖర్చులతో పాటు, స్టాఫ్, తల్లి, మేనేజర్ల ఖర్చులు అన్నీ నిర్మాతే భరిస్తారు. ఇది ఇండస్ట్రీలో ఓ సాధారణ నిబంధనగా మారిపోయింది. అయితే ఈ విషయంలో జాన్వీ కపూర్ మాత్రం భిన్నంగా ఉంటుందని అనిల్ కపూర్ వెల్లడించాడు. జాన్వీ ఎక్కడికైనా షూటింగ్‌కి వెళ్లాల్సి వచ్చినప్పుడు ఫ్లైట్ టికెట్లు తనవే. స్టాఫ్ కావొచ్చు, సహాయులు కావొచ్చు, ఎవ్వరైనా ఆమెతో వస్తే వాళ్ల ఖర్చులు కూడా జాన్వీనే భరిస్తుంది. నిర్మాతలపై ఎలాంటి అదనపు భారంగా మోపదు. ఆమె అంతా స్వయంగా చూసుకుంటుంది అని అన్నారు అనిల్. అనిల్ కపూర్ ఈ కామెంట్స్ చేసిన తర్వాత, జాన్వీ కపూర్‌పై పరిశ్రమవర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నాయి. ఇప్పటి తారలు చిన్న విషయానికే పెద్ద బడ్జెట్ భారాన్ని నిర్మాతలపై మోపుతున్న కాలంలో, జాన్వీ లాంటి స్టార్ హీరోయిన్ తన ఖర్చులను తానే భరించడం నిజంగా ప్రశంసనీయం అంటున్నారు. జాన్వీని చూసి ఇతర హీరోయిన్స్ తమ పద్ధతిని మార్చుకుంటారా అని ముచ్చటించుకుంటున్నారు. ఈ రోజుల్లో నిర్మాతలు ఖర్చుల విషయంలో తడిసి ముద్దవుతున్నారు. అలాంటి సమయంలో జాన్వీ లాంటి సెలబ్రిటీలను ఆదర్శంగా తీసుకుంటే, ఇండస్ట్రీకి అంతా మంచి జరుగుతుంది. ఇక జాన్వీకి ఇప్పుడు బాలీవుడ్ ప్రాజెక్ట్స్ తోపాటు, త్వరలో మరిన్ని సౌత్ ఆఫర్స్ లైన్‌లో ఉన్నట్టు సమాచారం.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332